https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతున్న దుష్టశక్తి జగన్

- రప్పా రప్పా నరికితే తప్పేంటని మాట్లాడతావా?
- పాత సినిమాలో రాజనాల క్యారెక్టర్ గుర్తుకువస్తోంది
- నక్కా ఆనంద్‌బాబు ధ్వజం

8



## బనకచర్లపై కమిటీ

3

- సాంకేతిక అంశాలు, సమస్యలపై అధ్యయనం
- రెండు రాష్ట్రాల అధికారులు, నిపుణులతో 21 లోగా ఏర్పాటు
- కేంద్ర జలశక్తి మంత్రితో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో నిర్ణయం
- కేఆర్ఎంబీ అమరావతిలో, జీఆర్ఎంబీ హైదరాబాదులో
- రిజర్వాయర్ల అవుట్ ఫ్లోలకు టెలీ మీటర్లు
- శ్రీశైలం ప్రాజెక్ట్ రక్షణకు సమష్టి చర్యలు
- ముఖ్యమంత్రుల చర్చలు సఫలం
- వివరాలు వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు




# అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్




- అందుకోసమే స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్
- ఏపీ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి నివేదిక విడుదలలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- నివేదిక రూపొందించిన టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్
- రాష్ట్ర అభివృద్ధికి, విజన్- 2047 సాధనకు టాస్క్‌ఫోర్స్ 120 సిఫార్సులు
- రాష్ట్రంలో పెట్టుబడులకు ఎస్కార్టు సర్వీసు అందిస్తున్నామన్న సీఎం
- అమెరికాకు సిలికాన్ వ్యాలీలాగే అమరావతి దేశానికి క్వాంటమ్ వ్యాలీ అవుతుందని విశ్వాసం
- జాతి నిర్మాణం, సంపద సృష్టిలో పరిశ్రమల భాగస్వామ్యం కీలకమని స్పష్టీకరణ
- రూ. 30లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యమని వెల్లడి
- ఢిల్లీలో సీఐఐ సదస్సులో టాస్క్‌ఫోర్స్ నివేదిక ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

4



## సాస్కి కింద రాష్ట్రానికి రూ.10,000 కోట్లు

- రెవెన్యూ లోటు భర్తీ చేయండి
- అమరావతికి రెండో విడత నిధులు గ్రాంటుగా ఇవ్వండి
- కేంద్ర ఆర్థికమంత్రికి సీఎం చంద్రబాబు వినతి

2

## అమరావతిలో వాటర్ స్పోర్ట్స్ హబ్

- కృష్ణా తీరంలో జలక్రీడల శిక్షణా కేంద్రాలు
- రాజధానిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం
- తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణా కేంద్రాలు
- స్టేడియంల అభివృద్ధికి నిధులు మంజూరు
- కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం చంద్రబాబు వినతి

2



# కనికరించి కష్టాలు తీర్చండి



- ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 67వ రోజు ప్రజాదర్బార్
- మంత్రిని స్వయంగా కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు
- ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా

5



### మంగళగిరిలో మరో 2వేల మందికి

# త్వరలో ఇళ్లపట్టాలు

- ఇళ్లులేని పేదలకు టిడ్కోఇళ్లకు ప్రణాళికలు
- మహానాడు రిటైనింగ్ వాల్‌తోపాటు పార్కు నిర్మాణం
- త్వరలోనే సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు
- మంగళగిరి నియోజకర్గ అభివృద్ధి పనులపై సమీక్షలో మంత్రి లోకేష్

3

## గంగవరం పోర్టు హైవే లింక్ రోడ్డుకు ఊపిరి

- ప్రాజెక్టుకు తక్షణం ఆమోదం ఇవ్వండి
- ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్‌ను కలిసి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, ఎంపీ శ్రీభరత్ వినతి

6

## జగన్‌రెడ్డీ.. ఓపెన్ డిబెట్‌కు సిద్ధమా?

- మద్యం స్కాంలో సిట్ దెబ్బకు మీ అవినీతి ముఠా అబ్బా
- చేసిన పాపాలను డైవర్ట్ చేసేందుకు రప్పా రప్పా అంటూ రెచ్చగొడుతున్నారు
- ప్రెస్‌మీట్‌లో మీరు చెప్పినవన్నీ అబద్ధాలే
- తప్పు చేసిన వారిని మంచివారంటున్నారా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

7

## వైసీపీ నేతల అండతో భూకబ్జా

కంప్యూటర్ ఆపరేటర్ నిర్వాకం - ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు


6

# అమరావతిలో వాటర్ స్పోర్ట్స్ హబ్

- కృష్ణా తీరంలో జలక్రీడల శిక్షణా కేంద్రాలు
- రాజధానిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం
- తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణా కేంద్రాలు
- స్టేడియంల అభివృద్ధికి నిధులు మంజూరు
- కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం చంద్రబాబు వినతి



ఢిల్లీ (చైతన్యరథం): అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో రెండో రోజు బుధవారం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడలశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సీఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు కేంద్రమంత్రికి సీఎం తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడల్లో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటల్లో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ.27 కోట్లు, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్-౦2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.



# సాస్కి కింద రాష్ట్రానికి రూ.10,000 కోట్లు



- రెవెన్యూ లోటు భర్తీ చేయండి
- అమరావతికి రెండో విడత నిధులు గ్రాంటుగా ఇవ్వండి
- కేంద్ర ఆర్థికమంత్రికి సీఎం చంద్రబాబు వినతి

ఢిల్లీ (చైతన్యరథం): రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి(SASCI) కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ.10,000 కోట్లు కేటాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ 16వ ఆర్థిక సంఘానికి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు.


## గ్రాంటుగా అమరావతికి రెండో విడత సాయం

అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.



# ప్రతిభ, అవకాశాల కేంద్రంగా ఏపీ

- లింక్డ్‌ఇన్ నివేదికపై సీఎం చంద్రబాబు హర్షం



అమరావతి (చైతన్యరథం): ప్రతిభ, అవకాశాల కేంద్రంగా ఏపీ అభివృద్ధి చెందుతోందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. నాన్-మెట్రో నగరాలను హైలైట్ చేసే లింక్డ్‌ఇన్ సిటీస్ ఆన్ ది రైజ్ నివేదికలో విశాఖ, విజయవాడకు స్థానాలు దక్కడం గర్వకారణం అని ఎక్స్ వేదికగా చంద్రబాబు స్పందించారు. ఆ నివేదికలో విశాఖపట్నం, విజయవాడ మొదటి, మూడవ స్థానాలను దక్కించుకోవటం ఎంతో సంతోషంగా ఉంది. కొత్త నియామకాలు, ప్రతిభా ప్రవాహం, ఉద్యోగ మార్కెట్ విస్తరణ ఆధారంగా ఇచ్చే ఈ ర్యాంకింగ్‌లు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన మా కొత్త పారిశ్రామిక విధానాలకు లభించిన విజయంగా భావిస్తున్నాను. రాష్ట్రంలో ఐటీ దిగ్గజాలు టీసీఎస్, కాగ్నిజెంట్ క్యాంపస్‌లు, క్వాంటం వ్యాలీ, ఏఐ వర్సిటీలు ఏర్పాటు కానున్నాయి. ఐటీ, అధునాతన సాంకేతికతలకు దేశంలోనే ప్రధాన కేంద్రంగా ఆవిర్భవించటంలో ఏపీ తన స్థానాన్ని మరింత సుస్థిరపరుచు కుంటోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రజల తీర్పు జగన్‌కు ఇంకా అర్థం కాలేదు: సోమిరెడ్డి

అమరావతి (చైతన్యరథం): ఏడాది కాలంగా జగన్మోహన్ రెడ్డి పోకడలు, ఆలోచనలు చూసిన తరువాత, తాజాగా అతని ప్రెస్ మీట్ చూశాక రెండు విషయాల్లో అందరికీ పూర్తి క్లారిటీ వచ్చిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జగన్ రెడ్డికి 2024లో ఓటమి ఇంకా అర్థం కాలేదు. ప్రజల తీర్పును అర్థం చేసుకోలేదు. జగన్ మారలేదు. మారలేదు. 2029లో కూడా గెలవలేడు. వైసీపీ నేతలు వేరే దారి చూసుకోండి..కార్యకర్తలు ఆశలు వదులుకోండని సోమిరెడ్డి పేర్కొన్నారు



# బనకచర్లపై కమిటీ

- సాంకేతిక అంశాలు, సమస్యలపై అధ్యయనం
- రెండు రాష్ట్రాల అధికారులు, నిపుణులతో 21 లోగా ఏర్పాటు
- కేంద్ర జలశక్తి మంత్రితో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో నిర్ణయం
- కేఆర్ఎంబీ అమరావతిలో, జీఆర్ఎంబీ హైదరాబాదులో
- రిజర్వాయర్ల అవుట్ ఫ్లోలకు టెలీ మీటర్లు
- శ్రీశైలం ప్రాజెక్ట్ రక్షణకు సమష్టి చర్యలు
- తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలు సఫలం
- వివరాలు వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు






ఢిల్లీ: పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుపై కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఫలప్రదంగా జరిగిందని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల మంత్రులు, సీడబ్ల్యూసీ అధికారులు, ఇంజనీర్లు, అలాగే ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశం స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని మంత్రి రామానాయుడు చెప్పారు. సమావేశం అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశంలో మూడు ముఖ్యాంశాలపై నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అందులో మొదటిది ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్ల నుంచి కాలువలకు వెళ్లే అవుట్ ఫ్లో కు సంబంధించి టెలిమీటర్లు ఏర్పాటు చేసేందుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. రెండవది.. తెలుగు జాతి సంపద అయిన శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలు కలసి కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టు మరమ్మతుల విషయంలోనూ, ప్లంజ్ పూల్ రక్షణ విషయంలోనూ (కేంద్ర జలసంఘం) సీడబ్ల్యూసీ సిఫార్సులు, నిపుణుల సూచనలు సత్వరమే పాటించి చర్యలు తీసుకునే అంశంపై ఇరు రాష్ట్రాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి అంగీకారం తెలిపాయి.

మూడో అంశమైన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (కేఆర్ఎంబీ) అమరావతి లోను, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (జీఆర్ఎంబీ) హైదరాబాదులోను ఉండేలా నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి రామానాయుడు వివరించారు.

అలాగే మరో ముఖ్యాంశమైన పోలవరం -బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక పైన, తెలంగాణ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాల పైన అధ్యయనానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక సాంకేతిక అంశాలు ముడిపడి ఉన్నందున..ఇరు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఒక కమిటీ వేయాలని ఉభయ రాష్ట్రాలు నిర్ణయించినట్లు నిమ్మల స్పష్టం చేశారు. ఈ కమిటీలో ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన సాంకేతిక నిపుణులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఉంటారని చెప్పారు. ఈ కమిటీ సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. కాలయాపన లేకుండా వచ్చే సోమవారం (21వ తేదీ) లోపునే కమిటీ నియామకం జరుగుతుందన్నారు. అలాగే గోదావరి నది నుంచి ఏటా సముద్రంలో కలసిపోతున్న 3000 టీఎంసీల నీటి వృథాపై కూడా కమిటీ ఆరా తీసి తమ నివేదికలో పొందుపరుస్తుందని మంత్రి రామానాయుడు చెప్పారు.

రాష్ట్రాలు వేరైనా, పార్టీలు వేరైనా తెలుగుజాతి ఒకటేనన్న స్నేహపూర్వక వాతావరణంలో ఢిల్లీ సమావేశం జరగటం గొప్ప శుభ పరిణామంగా మంత్రి నిమ్మల రామానాయుడు అభివర్ణించారు.

ఈ సమావేశంలో సుమారు గంటన్నరపాటు వివిధ అంశాలపై చర్చించారు. భేటీ ప్రారంభంలో సీఆర్ పాటిల్‌తో పాటు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి పరస్పరం కరచాలనం చేసుకున్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాగా ఏపీ.. 13 అంశాలను తెలంగాణ ప్రతిపాదించాయి. ఇరు రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అజెండాలో చేర్చింది. ఇరు రాష్ట్రాలు తమ వాదనలను కేంద్రం ముందు వినిపించాయి.

సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ఇరువురు సీఎంలు సమావేశమయ్యారు. భేటీలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చించారు. సీఎంలు తమ అధికారిక నివాసాల్లో సుమారు గంటన్నరపాటు సీఎస్‌లు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు..

---

## మంగళగిరిలో మరో 2వేల మందికి

# త్వరలో ఇళ్లపట్టాలు

- ఇళ్లులేని పేదలకు టిడ్కో ఇళ్లకు ప్రణాళికలు
- మహానాడు రిటైనింగ్ వాల్‌తోపాటు పార్కు నిర్మాణం
- త్వరలోనే సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు
- మంగళగిరి నియోజకర్గ అభివృద్ధి పనులపై సమీక్షలో మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేల మందికి ఆగస్ట్ నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో బుధవారం అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... గతంలో 3వేల మందికి సుమారు వెయ్యికోట్ల రూపాయల విలువైన ఇళ్లపట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేలు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్య తీసుకోవాలని సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు.

### ఎడ్వంచర్ పార్కుగా ఎకో పార్కు అభివృద్ధి

వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు మంత్రికి అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ స్కూల్ పునర్నిర్మాణ పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించండి. మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ. 2కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోండి. విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి కూడా సందర్శకులు వస్తున్నందున మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి.

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, నూరుశాతం వీధిలైట్లపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంటీఎంసీ ఎస్ఇ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్



- అందుకోసమే స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్
- ఏపీ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి నివేదిక విడుదలలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- నివేదిక రూపొందించిన టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్
- రాష్ట్ర అభివృద్ధికి, విజన్- 2047 సాధనకు టాస్క్‌ఫోర్స్ 120 సిఫార్సులు
- రాష్ట్రంలో పెట్టుబడులకు ఎస్కార్టు సర్వీసు అందిస్తున్నామన్న సీఎం
- అమెరికాకు సిలికాన్ వ్యాలీలాగే అమరావతి దేశానికి క్వాంటమ్ వ్యాలీ అవుతుందని విశ్వాసం
- జాతి నిర్మాణం, సంపద సృష్టిలో పరిశ్రమల భాగస్వామ్యం కీలకమని స్పష్టీకరణ
- రూ. 30లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యమని వెల్లడి
- ఢిల్లీలో సీఐఐ సదస్సులో టాస్క్‌ఫోర్స్ నివేదిక ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

ఢిల్లీ (చైతన్యరథం): స్వర్ణాంధ్ర-2047 సాకారం అయ్యేందుకు భవిష్యత్ ప్రణాళికగా ఏపీ ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. బుధవారం ఢిల్లీలో సీఐఐ నిర్వహించిన సమావేశంలో టాటాసన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ ఈ నివేదికను ముఖ్యమంత్రికి అందించింది. మొత్తం 120 సిఫార్సులను పొందుపరచి టాస్క్‌ఫోర్స్ బృందం ఈ నివేదికను రూపొందించింది. 17 రంగాలకు సంబంధించి అమలు చేయాల్సిన సిఫార్సులను టాస్క్‌ఫోర్సు ఇందులో నివేదించింది. ఏపీ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి నివేదిక ఆవిష్కరణ అనంతరం పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి నివేదికను రూపొందించిన టాస్క్‌ఫోర్స్ సభ్యుల్ని ముఖ్యమంత్రి అభినందించారు. మరోవైపు ఏపీలో వచ్చే పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్కార్టు సర్వీసులు అందిస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టిన పెట్టుబడులను రాష్ట్ర ప్రాజెక్టుగా భావించి ప్రభుత్వం చేయూత అందిస్తుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మూడు ఆర్థిక కారిడార్లలో ఆయా రంగాలకు చెందిన పరిశ్రమల్ని ప్రోత్సహించేందుకు అనుకూలంగా విధానాలు రూపొందించామని అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వేగంగా అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో విజన్ -2020 పేరిట తాను ఆవిష్కరించిన అభివృద్ధి ప్రణాళిక వాస్తవ రూపం దాల్చి నేడు ఆ ఫలితాలు చూస్తున్నామని అన్నారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు చేశామని వెల్లడించారు.

## అంతర్జాతీయస్థాయి అభివృద్ధి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

అమెరికాకు సిలికాన్ వ్యాలీ తరహాలోనే దేశంలో అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే ఈ తరహా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అలాగే బెస్ట్ లివబుల్ సిటీగా రాజధాని అమరావతిని కూడా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. జాతి నిర్మాణంలో, సంపద సృష్టిలో పరిశ్రమల భాగస్వామ్యం కీలకమని అన్నారు. రాష్ట్రంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేసేందుకు, నైపుణ్యమున్న మానవ వనరులని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సర్క్యులర్ ఎకానమీతో స్వచ్ఛాంధ్ర దిశగానూ ముందుకు వెళుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ అత్యుత్తమ విధానాలు అవలంబించటం వల్ల ఫలితాలను వేగంగా సాధించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి పాలనా పరమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు. రాష్ట్రానికి కనీసం రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.

## చంద్రబాబు గుడ్‌విల్‌తో పెట్టుబడులు: చంద్రశేఖరన్

టాస్క్ ఫోర్సు నివేదికలో ఏపీలో 17 రంగాలకు చెందిన పరిశ్రమలు ఏఏ ప్రాంతాల్లో ఉండాలన్న అంశంపై సిఫార్సులు చేసినట్టు టాస్క్‌ఫోర్స్ కో చైర్మన్, టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు. ఏపీలో పుష్కలంగా ఉన్న అవకాశాలు అందిపుచ్చుకునేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని స్పష్టం చేశారు. ఏపీని అభివృద్ధి చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ నేత అని చంద్రశేఖరన్ అన్నారు. అందులో భాగంగానే ఏపీ ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి నివేదికను సిద్ధం చేశామని తెలిపారు. చంద్రబాబుకు ఉన్న గుడ్‌విల్ ఏపీకి పెట్టుబడులు వచ్చేలా చేస్తుందన్నారు. అమరావతిలో ఏర్పాటు అయ్యే క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో టీసీఎస్ కూడా భాగస్వామిగా ఉందని, అది ఏర్పాటు అయితే దేశంలో ఒక ఎకో సిస్టం ఏర్పడుతుందన్నారు. ఏపీకి ప్రముఖ డేటా సెంటర్లు వచ్చేందుకు ఆస్కారం ఉందన్నారు.




# టీడీపీ హయాంలోనే కోనసీమ అభివృద్ధి

- ఐదేళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశాం
- ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



అల్లవరం (చైతన్యరథం): రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి డా.స్వామి పాల్గొన్నారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలిసి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి డా.స్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన కాలంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే చేసిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. కోనసీమలో అభివృద్ధి అంతా టీడీపీ హయాంలోనే జరిగిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలను వంచన చేసి విధ్వంసం, వినాశనం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లారన్నారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి రాష్ట్రంలో ఉన్న సహజ వనరులన్నిటినీ వైసీపీ నాయకులు లూటీ చేశారని దుయ్యబట్టారు. జగన్ సాగించిన విధ్వంసకర పాలన ఫలితంగానే రాష్ట్ర ప్రజలు 11సీట్లు ఇచ్చి పక్కన కూర్చోపెట్టారన్నారు. అయినా జగన్ వ్యవహార శైలిలో మార్పు రాలేదని మంత్రి డా.స్వామి ఎద్దేవా చేశారు.

# కనికరించి కష్టాలు తీర్చండి

- ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 67వ రోజు ప్రజాదర్బార్
- మంత్రిని స్వయంగా కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు
- ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా





ఉండవల్లి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో ఉదయం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యలు విన్నవించుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## వ్యాపారంలో వాటా అంటూ ద్వారంపూడి అనుచరుడి మోసం

వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖర్‌రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కరరెడ్డి రూ. 1.77 కోట్ల మేర మోసం చేశాడని, విచారించి తగిన న్యాయం చేయాలని బాపట్లకుచెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ హయాంలో తనపై అక్రమకేసులు నమోదు చేయడంతోపాటు చం పుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తచేశారు. పరి శీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో గత 19 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 2,400 మందికి హెచ్ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రతకల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా కార్పొరేషన్‌లో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకానికి సంబంధించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన వితంతు పెన్ష న్‌ను పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం గుండిమెడగ్రామానికి చెందిన పులపా మంగమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, అయితే కొంత మంది రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామానికి చెందిన డి.వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమాల కారణంగా పరిహారం అందక తాము తీవ్రంగా నష్టపోయామని, విచారించి తమకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తమ నాలుగేళ్ల కుమారుడి గుండె శస్త్రచికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమాని విమల్ రాజు విన్నవించారు. రోజు కూలీగా జీవనం సాగించే తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, ప్రభుత్వం తరపున సాయం అందించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

తిరుపతి నుంచి తిరుమలకు పూలు తీసుకుని వెళ్లేందుకు టోల్ గేట్ పర్మిషన్ ఇవ్వాలని శ్రీబాలాజీ ఫ్లవర్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గత 30 ఏళ్లుగా పూల వ్యాపారం చేస్తున్నామని, 2023 నుంచి తమకు అనుమతులు నిలిపివేశారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

శ్రీకాకుళం జిల్లాలో మజ్జిగూడెం ఎత్తిపోతల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని హిరమండలానికి చెందిన గోళ్ల సింహాచలం విజ్ఞప్తి చేశారు. 2018లో ఎత్తిపోతల నిర్మాణం పనులు ప్రారంభించగా.. వైసీపీ హయాంలో బిల్లులు చెల్లించకపోవడంతో నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

డీఆర్డీయే, వెలుగు, చంద్రన్న బీమా కాల్ సెంటర్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీవీడబ్ల్యూవీ, వీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం జీతాలు నిలిపివేసిందని, తమకు పెండింగ్ జీతం చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సోషల్ సెక్యూరిటీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.











చైతన్యరథం

# గంగవరం పోర్టు-హైవే లింక్ రోడ్డుకు ఊపిరి

**ప్రాజెక్టుకు తక్షణం ఆమోదం ఇవ్వండి - పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్ - ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్‌ను కలిసి వినతి**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల పునరుద్ధరణలో ఓ కీలక మలుపు తిరిగింది. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బుధవారం న్యూఢిల్లీలోని ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌ను కలిసి గంగవరం పోర్ట్-ఎన్‌హెచ్‌ఎ-16 తుంగ్లాం మార్గం రహదారి ప్రాజెక్టుకు తక్షణ ఆమోదం కోరారు. ఈ ప్రాజెక్టు కోసం సమగ్రంగా డీపీఆర్ సిద్ధమైనప్పటికీ గత ప్రభుత్వ విధ్వంసకర పాలన వల్ల ఈ ప్రాజెక్టు ప్రతిపాదన ఫైళ్లకే పరిమితమై కార్యరూపం దాల్చలేదని వివరించారు. ఈ జాప్యం వల్ల పోర్ట్‌కు అనుసంధాన మార్గం అందక ట్రాఫిక్ సమస్యలు పెరిగి నగర అభివృద్ధికి ఆటంకమవుతుందని వివరించారు. గంగవరం పోర్టు ద్వారా ట్రక్కుల రాకపోకలు రోజుకు 2,500 నుంచి 6,000 వరకు పెరగనున్న నేపథ్యంలో ప్రస్తుతం గాజువాక నాలుగు లేన్‌ల మార్గం పూర్తిగా ఓవర్‌లోడ్ అయిందని తెలిపారు. పారిశ్రామిక భూములు, రైల్వే భూముల మీదుగా కొత్తగా ప్రతిపాదిత అలైన్‌మెంట్ వెళ్లడం వల్ల భూస్వాధీనం సంబంధిత సమస్యలు గణనీయంగా తగ్గుతాయని, ఈ మార్గం దీర్ఘకాలికంగా వ్యవహరించదగ్గ పరిష్కారమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేతలు మరో కీలక విషయాన్ని కూడా ఎన్‌హెచ్‌ఏఐ దృష్టికి తీసుకె ళ్లారు. విశాఖపట్నం నగరం-పోర్ట్- భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మధ్య గ్రేడ్ సెపరేటెడ్ ఫ్లైఓవర్లతో కూడిన రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల నగర ట్రాఫిక్‌కు ఉపశమనం లభించి విశాఖపట్నం లాజిస్టిక్, ఏవియేషన్ హబ్‌గా ఎదగడానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి అడ్డుగానే నిలిచిన కీలక అంతరాయాలను తొల గించేందుకు తక్షణ చర్యలు అవసరమని కోరారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే మార్గం దేశంలోని ఇతర గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలతో పోటీ పడే స్థాయిలో ఉండాలని అన్నారు. పల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ మౌలిక సదుపాయాల నిర్ణయాలు రాజకీయాల వల్ల ఆలస్యం కాకూడదు. టీడీపీ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై ముందుకు వెళుతూ కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రతిపాదనలపై ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ గత జాప్యాలను గుర్తించి, గంగవరం- ఎన్‌హెచ్ 16 రహదారి, భోగాపురం రహదారి రెండింటినీ అత్యంత ప్రాధాన్యంగా తీసు కుంటామని, త్వరితగతిన ఆమోద ప్రణాళికలు పూర్తవుతాయని హామీ ఇచ్చారు.



# రాజకీయ హింసను ప్రోత్సహిస్తున్నారా?

- **అధికారంలోకొస్తే ప్రతీకారం తీర్చుకుంటారా?**
- **నరుకుడు భాషను సమర్థించడం సిగ్గుచేటు**
- **మరోసారి కులాల కుంపట్లు రాజేసే యత్నం**
- **రైతులకు ఏమి చేశారని మొసలి కన్నీరు**
- **చంద్రబాబు పేరు ఉచ్చరించే అర్హత మీకు లేదు**
- **జగన్‌పై వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ ధ్వజం**



అమరావతి(చైతన్యరథం): రాజకీయాల్లో హింసాత్మక చర్యలకు పాల్పడటంలో తప్పేమీ లేదంటూ జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. అధికారంలోకొస్తే ప్రతీకారం తీర్చుకుంటామంటూ బహిరంగంగా చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 నిముషాలకు పైగా సాగిన పత్రికా సమావేశంలో నిస్సిగ్గుగా తన సైకో నైజాన్ని వెల్లడించుకుని జగన్‌రెడ్డి తనను తాను రప్పా...రప్పా రెడ్డిగా ఆవి ష్కరించుకున్నారని ధ్వజమెత్తారు. రప్పా..రప్పా వ్యాఖ్యలు కేవలం సినిమా డైలాగులే కదా.. అభ్యంతరం ఎందుకుండాలన్న జగన్‌రెడ్డి వైఖరి ఆయనలోని హింసాత్మక నైజాన్ని వెల్లడించిందని అన్నారు. కనుచూపుతో చీకట్లోనే ప్రత్యర్థులను లేపేయాలన్న పేర్ని నాని వ్యాఖ్యలు..పట్టపగలే అలా చేయాలన్న వ్యాఖ్యలను జగన్‌రెడ్డి సమర్థించడం అప్రజాస్వామిక, హింసాత్మక భావజాలానికి నిదర్శన మన్నారు. సినిమా డైలాగులను రాజకీయ, ప్రజా జీవితానికి అన్వయిస్తూ, హింసను సవర్థిస్తూ మాట్లాడడం అత్యంత శోచనీ యమన్నారు.

**ప్రజాస్వామ్యం, పోలీసు నిష్పాక్షికత ఇప్పుడు గుర్తొచ్చిందా?**

తన ఐదేళ్ల పాలనలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నేడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని జగన్ రెడ్డి సుద్దులు పలకడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. తన అనుచరులు పిన్నెల్లి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మిధున్‌రెడ్డిలతో పాటు, తన మాటే శాసనంగా పోలీ సు వ్యవస్థను బహిరంగంగా దుర్వినియోగం చేసిన ఉన్నతాధి కారులు పీఎస్‌ఆర్ ఆంజనేయులు, సంజయ్‌కుమార్‌ను పునీతులు గా జగన్‌రెడ్డి పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన అనుస రించే రాజ్యాంగ, ప్రజాస్వామ్య ప్రమాణాలకు ఇవే నిదర్శనాలని ధ్వజమెత్తారు. పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలన్న జగ న్‌రెడ్డి తన హయాంలో పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేసిన తీరును గుర్తు తెచ్చుకోవాలని సూచించారు.

**మీ హామీల అమలు సంగతేంటి?**

మద్యపానాన్ని నిషేధం హామీని ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. విద్యాదీవెన, అమ్మఒడి వంటి కార్యక్ర మాల్లో పలు కిస్తీలు ఎగ్గొట్టడంతో పాటు, రైతు భరోసా కింద రైతన్నలను మోసం చేసిన మాజీ సిఎం మొదటి ఏడాదిలోనే కూటమి ప్రభు త్వం అన్ని హామీలను అమలు చేయలేదని విమర్శించడం విడ్డూ రంగా ఉందన్నారు. వివిధ హామీల అమలులో జగన్ వైఫల్యంతో లబ్దిదారులు ఏ మేరకు నష్టపోయారో జగన్‌రెడ్డి వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**రైతులకు ఏమి చేశారని మొసలి కన్నీరు**

తన ఐదేళ్ల పాలనా కాలంలో రైతుల ఆదాయాన్ని పెంచడానికి ఒక్క ఎకరాకు కూడా కొత్తగా నీరివ్వని జగన్‌రెడ్డి నేడు రైతులపై మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటన్నారు.

ప్రధానమైన పోలవరం ప్రోజక్టును నిర్లక్ష్యం, పలు ఇతర సాగునీటి పథకాల నిర్మాణంలో ఏ మాత్రం ప్రగతి చూపకుండా పూర్తిగా వైఫల్యం చెందిన మాజీ సీఎం పరామర్శల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్న జగన్‌రెడ్డి రాజకీయ దిగజారుడుతనాన్ని ప్రజలు నిత్యం గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని రైతులకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతుందని ఉద్ఘాటించారు.

**కులాల కుంపట్లకు మరోసారి శ్రీకారం**

2019 ఎన్నికలకు ముందు కులాల పేరుతో రాజకీయ లబ్ధి పొందేందుకు దిగజారిన జగన్‌రెడ్డి మరోసారి ఆ ప్రయత్నాన్ని మొ దలెట్టారని ఆక్షేపించారు.

పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు, రాజకీయ నాయకుల కులాలను పత్రికా సమావేశం లో పలు మార్లు ఉచ్ఛరించి బహిరంగంగా, నిస్సిగ్గుగా మరోసారి కులాల కుంపట్లు రాజేయడానికి జగన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ధ్వజమెత్తారు. హింసను రెచ్చగొడుతూ అప్రజాస్వామికంగా వ్యవ హరిస్తున్న జగన్‌రెడ్డి తీరుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# వైసీపీ నేతల అండతో భూకబ్జా

**కంప్యూటర్ ఆపరేటర్ నిర్వాకం - ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు**

మంగళగిరి(చైతన్యరథం): తహసీల్దారు కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బాలసుబ్రహ్మణ్యం అనే వ్యక్తి వైసీపీ నేతల అండతో తన భూమిని కబ్జా చేశాడు..అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం రాచరంగయ్యపల్లికి చెందిన కె.చంగలరాయుడు కోరారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రోనంకి కృష్ణంనాయుడు అర్జీలు స్వీకరించారు.

- 24 ఏళ్ల తన కుమార్తె ఏడు నెలలుగా కనిపించడం లేదని నెల్లూరు జిల్లా కలువాయి మండలానికి చెందిన పెంచలమ్మ తెలిపింది. తనకు మాటలు రావు.. వినిపించదు.. తన కుమార్తె ఆచూకీ కోసం స్టేషన్‌కు వెళితే పట్టించుకోవడం లేదని వివరించింది.

- గతంలో తమకు వస్తున్న పింఛన్‌లను గత వైసీపీ ప్రభుత్వంలో అకారణంగా తొలగించారని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన వెంపల ప్రశాంతి, చిరతగండ్ల సీతమ్మ ఫిర్యాదు చేశారు. పెన్షన్‌లను పునరుద్ధరించాలని వేడుకున్నారు.

- మోడల్ స్కూల్‌కు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు జాయిన్ అవుతుండటంతో పిల్లలకు హాస్టల్ సరిపోవడంలేదని అన్నమయ్య జిల్లా కురబలకోట మండల మోడల్ స్కూల్ కమిటీ మెంబర్లు తెలిపారు. పిల్లలకు సరిపడా వసతిగృహ నిర్మాణంతో పాటు స్కూల్‌కు ప్రహరీని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.





- నున్న స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పనిచేస్తున్న కె.శ్రీనివాసరావు రోడ్డు పక్కన నిల్చుని దాహం తీర్చుకుంటున్న తమను కారుతో గుద్దాడని గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చినకాకానికి చెందిన వాణి తెలిపింది. దాంతో తన భర్త భుజం నరం కట్ అయిందని, దానికి సుమారు రూ.4 లక్షల వరకు ఆసుపత్రిలో ఖర్చు అవుతుందని డాక్టర్ చెప్పాడని వివరించింది. ఏఎస్‌ఐకు ఫోన్ చేస్తే పట్టించుకోవడం లేదని.. ఆయనపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగావకాశాలే లక్ష్యంగా విద్యాబోధన

- వసతిగృహాల్లో మెరుగైన సౌకర్యాలు
- సీఎం చంద్రబాబు, లోకేష్ ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటన
- గురుకులాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కోనసీమ/అమలాపురం(చైతన్యరథం): ఉపాధి, ఉద్యోగావకా శాలే లక్ష్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యాబోధన జరుగు తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజ నేయస్వామి తెలిపారు. బుధవారం కోనసీమ జిల్లా అమలాపు రం జిల్లాలో మంత్రి పర్యటించారు. అల్లవరం మండలం గోడి గ్రామంలోని అంబేద్కర్ బాలికల గురుకులంలో రూ.20 లక్షల తో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం, బాస్కెట్ బాల్ కోర్టు, రూ.15 లక్షలతో ప్లే గ్రౌండ్ నిర్మాణానికి, బాలుర గురుకులంలో రూ.24 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, రూ.15 లక్షలతో ప్లే గ్రౌండ్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులతో విడివిడిగా ముఖాముఖి నిర్వహించి పాఠశాలలో అందుకున్న సౌకర్యాలు, సమస్యలు, టీచర్ల బోధనా తీరును అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యే యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాం. విద్యార్థులపై మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తు న్నాం. గురుకులాలు ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 10కి పెంచాం, ఐఐటీ నీట్‌లో కొద్దిలో అర్హత కోల్పో యిన విద్యార్థు లకు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. గురుకు లాలు, వసతిగృహాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మొటిక్ కిట్స్ అందజేస్తాం. ఏదైనా అనారోగ్యంతో చని పోయి న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు సాం త్వన పథకం ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం. విద్యార్థులపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వంట మనుషులకు శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ప్రతి వస్తువును మంత్రి లోకేష్ ప్రత్యేకంగా పరిశీలన చేస్తున్నారని తెలిపారు. ఈ సంద ర్భంగా అంబేద్కర్ బాలుర పాఠశాలలో తమకు తరగతి గదులు సరిపోవడం లేదని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో అవసరమైన అదనపు తరగతి గదులు వెంటనే మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# ఇక ప్రతి ఆరునెలలకు జాబ్‌మేళాలు

- బందరును ఉద్యోగ ఉపాధి కేంద్రంగా మారుస్తా
- నైపుణ్యంతో అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం నేషనల్ కాలేజీలో మెగా జాబ్‌మేళాను బుధవారం మంత్రి కొల్లు రవీంద్ర ప్రార ంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఆయా సంస్థల ఆధ్వర్యంలో అందించే ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మనలో నైపుణ్యం ఉంటేనే అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని తెలిపారు. గతంలో చంద్రబాబు విజన్ 2020 ప్రకటించి ఐటీ గురించి మాట్లాడితే ఎంతోమంది విమర్శించారు. నేడు హైదరా బాద్ ఐటీ ఏ స్థాయిలో విస్తరించిందో, ప్రపంచంలో ఎంతమంది కి అవకాశాలు కల్పించిందో చూస్తున్నాం. మన దేశ అతిపెద్ద ఆస్తి యువత.. వారిని సద్వినియోగం చేసుకున్నప్పుడే ఏదైనా సాధించగలమని బలంగా నమ్ముతున్నాం. గతంలో నేషనల్ కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రయత్నించాం. గత పాలకులు నిర్లక్ష్యం చేసి మా ఆలోచనను నాశనం చేశారు. సీమెన్స్ సంస్థ 90 శాతం సదుపాయాలు కల్పించేలా ఏర్పాటు చేస్తే జగన్‌రెడ్డి వచ్చాక మొత్తం నాశనం చేశాడు. గత ఐదేళ్లు బందరులో జాబ్ మేళా లేదు.. యువతకు ఉద్యోగాలు లేవు. ఇకపై ప్రతి ఆరునెలలకు జాబ్‌మేళాలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సంస్థ ఏర్పాటు చేయడం ద్వారా దేశానికి కేంద్రంగా అమరావతిని మార్చబోతున్నాం. రాష్ట్ర అభివృద్ధిలో మనం భాగస్వాములు కావాలంటే స్కిల్స్ పెంచుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూకు ఎలా ప్రిపేర్ అవ్వాలో చెప్పడం కోసం మూడురోజుల పాటు శిక్షణ ఇచ్చాం. మచిలీపట్నం పోర్టు త్వరలోనే పూర్తి చేసుకుని పోర్టు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నైపుణ్యం పెంచుకుని ఇక్కడ ఉద్యోగాల కోసం వచ్చిన వారు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ఎదగాలని ఆకాంక్షించారు. షిప్ నిర్మాణం కంపెనీ, రూ.10 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ బందరులో ఏర్పాటు కాబోతోంది. పోర్టు, టూరిజం, సహా అనేక రంగాల్లో అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నాం. బందరులో ఉన్న పర్యాటక అవకాశాలను ప్రపంచానికి తెలియజేయడం లక్ష్యంగా బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. పర్యాటక రంగంలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.. వాటిని దక్కించుకునేలా యువత ఆలోచిం చాలి. క్రిటికల్ మైనింగ్ పరిశ్రమలను మచిలీపట్నంలో ఏర్పాటు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. జాబ్‌మేళాలో పాల్గొనే వారు జీతం ముఖ్యం కాదు.. తద్వారా కలిగే ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఎంఎస్‌ఎంఈ పథకం ద్వారా యువత ఉద్యోగాలు కల్పించేలా ఎదగాలి. మన ఆలోచనతోనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటుంది. మన దగ్గర ఉన్న గోల్డ్ కవరింగ్ పరిశ్రమలు, మత్స్య ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతమయ్యే అవకాశం ఉంది. ప్రతి ఆరు నెలలకు జాబ్‌మేళా నిర్వహిస్తాం.. అవసరమైతే ఇక్కడ శాశ్వత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# జగన్‌రెడ్డీ.. ఓపెన్ డిబెట్‌కు సిద్ధమా?

- సిట్ దెబ్బకు మీ అవినీతి ముఠా అబ్బా
- మద్యంలో కొట్టేసిన డబ్బు విదేశాలకు
- మధ్యవర్తిత్వం వహించింది రాజ్ కసిరెడ్డి కాదా?
- ఆయనకు బాధ్యతలు అప్పగించింది మీరు కాదా?
- పాస్‌పోర్ట్‌లను వెంటనే సిట్ సీజ్ చేయాలి
- మీ వల్ల కటకటాల్లోకి వెళ్లిన పోలీసులు..
- మంచివారని చెప్పగలరా?
- చేసిన పాపాలను డైవర్ట్ చేసేందుకు
- రప్పా రప్పా అంటూ రెచ్చగొడుతున్నారు
- ప్రెస్‌మీట్‌లో చెప్పినవన్నీ అబద్ధాలే
- తప్పు చేసిన వారిని మంచివారంటున్నారా?
- అసలు లబ్ధిదారును సిట్ కటకటాల్లోకి పంపాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి (చైతన్యరథం): మద్యం కుంభకోణంలో సిట్ దెబ్బకు జగన్ అవినీతి ముఠా అబ్బా అంటోంది.. సిట్ విచారణ ముమ్మరం చేయడంతో జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. ఈ మద్యం కుంభకోణంలో అనుమానితులు ఎంతటివారున్నా వారి పాస్ పోర్ట్‌లను కోర్టు అనుమతితో వెంటనే సిట్ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ పాలనలో దేశమంతా డిజిటల్ పేమెంట్స్ నడుస్తుంటే.. ఇక్కడ నగదు లావా దేవీలు నడిపి మద్యంలో రూ.3500 కోట్లకు పైగా కొట్టేసి ఆ డబ్బును దుబాయికి తరలించారని సిట్ దర్యాప్తులో తెలుస్తోంది. కేంద్రం సహకారంతో దుబాయ్‌లో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి ఈ అవినీతి దోషులను వెంటనే పట్టుకోవాలని కోరారు. మిథున్ రెడ్డి, చెవిరెడ్డి, కసిరెడ్డిలాంటి వారు వాళ్ల నాయకుడికి తెలియ కుండా ఇన్ని కోట్ల అవినీతి చేస్తారా? అసలు లబ్ధిదారు ఎవరో బయటపెట్టి వారిని సిట్ కటకటాల్లోకి నెట్టాలి... ఈ లోపు వారి పాస్ పోర్ట్‌లను స్వాధీనం చేసుకుని ఈ అవినీతి పిట్టలు విదేశాలకు ఎగిరిపోకుండా చూడాలని కోరారు. జగన్ హయాంలో తప్పుచేసిన పోలీసు అధికారులకు చట్టబద్ధంగా శిక్ష తప్పదని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో పోలీసులు మెడల్స్ తీసుకుంటే.. జగన్ కు సహకరించిన పోలీసులు కటకటాల్లో మగ్గుతున్నారు. మద్యం లో కొట్టేసిన డబ్బు దుబాయి చేరడానికి మధ్యవర్తిత్వం వహించిం ది రాజ్ కసిరెడ్డి కాదా? ఈ రాజ్ కసిరెడ్డి ఎవరు? ఇతనికి ఈ బాధ్యతలు అప్పగించింది ఎవరు? మీరు కాదా జగన్‌రెడ్డి? మీరు సై అనకుండా కసిరెడ్డి ఇది చేయగలడా? మళ్లీ ప్రెస్‌మీట్ పెట్టి.. నాది సత్యహరిశ్చంద్ర పాలన, రామ రాజ్యమని నువ్వు చెబుతుంటే ఆశ్చర్యం వేస్తుందని వ్యాఖ్యానించారు.

### రాజ్ కసిరెడ్డి నీజాయితీ పరుడా?

రాజ్ కసిరెడ్డి దుబాయికి ఏ పేరుతో వెళ్లాడు? ఒక మనిషి పేరుమార్చుకుని దొంగ పాస్ పోర్ట్‌తో విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చా డంటే అతన్ని నీతిపరుడు అని చెబుతాడా? ఇలాంటి వ్యక్తి నీజాయి తీ పరుడా? ఇలాంటి ఛీటర్‌కు రాష్ట్ర ఖజానాను జగన్‌రెడ్డి అప్ప గించాడు.. దొరికిందే అదునుగా మద్యంలో వేల కోట్లు కొట్టేశాడు. దుబాయిలో శ్రావణ్‌రావుకు ఉన్న ఫ్లాట్‌లో ఇక్కడ నుంచి తరలిం చిన డబ్బులను బెడ్డులా పర్చుకుని పడుకుంటున్నారట? ఆ నోట్ల కట్టలు ఎక్కడివి? మన రాష్ట్ర ప్రజలవి కాదా? అని ప్రశ్నించారు. ఐదు కోట్ల ప్రజల సంక్షేమానికి వాడాల్సిన సొమ్మును జగన్ రెడ్డి పాలనలో కసిరెడ్డి ఆధ్వర్యంలో దోచుకెళ్లి దుబాయి తీసుకెళితే వారి ని జగన్ సుద్దపూసలంటున్నాడు. వారి గురించి నోరు తెరవడు. మద్యం కేసులో జగన్ మౌనం అర్థాంగికారం కాదా? అని ప్రశ్నిం చారు.

### ఆ ఎంపీ కలుగులో ఎందుకున్నాడు?

సిట్ దెబ్బకు జగన్ టీమ్ వణుకుతోంది.. మిథున్‌రెడ్డి ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు.. ఒక ఎంపీ మారువేషంలో కలుగుల్లో దాక్కోవాల్సి న పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనికి జగన్‌రెడ్డి సమాధానం చెప్ప గలడా? ఈ మద్యం కుంభకోణంతో వైసీపీ నేతల ప్రతిష్ట పూర్తిగా దిగజారిపోయింది. ఈ అవినీతిలో రేపు ఎవరు కలుగులోకి వెళతా రో కటకటాల్లోకి వెళ్తారో వారికి బాగా తెలుసు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. సిట్ దర్యాప్తు పూర్తి అయ్యే వరకు ఈ అవినీతి తిమింగళాలు దేశం విడిచి పారిపోకుండా చూడాలి. ఢిల్లీలో 100 కోట్ల కుంభకోణానికే పెద్ద పెద్ద నేతలు జైలు పాలు అయ్యారు. ఇక్కడి కుంభకోణంతో వైసీపీ పార్టీ ప్రతిష్ట మసకబారే సరికి రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. మద్యం కుంభకోణం ప్రజలు చర్చించుకోకుండా ఉండేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. అమాయకులైన ఐపీఎస్ ఆఫీస ర్లను అరెస్ట్ చేస్తున్నారని జగన్ ప్రెస్‌లో అంటున్నాడు.. నీతో అం టకాగి తప్పుడు పనులు చేసిన వారు అమాయకులు ఎలా అవుతా రు జగన్‌రెడ్డి? ఐపీఎస్‌లు తప్పులు చేస్తే శిక్షించకూడదా? చట్టం వారికి చుట్టమా? అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసు కుపోతుందని స్పష్టం చేశారు. మీ పాలనలో చట్టం తనపని తాను చేయలేదు.. మీరు చెప్పిన పని చట్టం చేసింది. వీరు నల్లపూసలైతే అన్ని రోజులు రిమాండ్‌లో ఉంటారా? న్యాయస్థానాలు ఉన్నాయి కదా? రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని కోరారు. చంద్రబాబు పాలన, గత ఐదేళ్ల జగన్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు.

చైతన్యరథం

# రాజకీయాలకు జగన్ అనర్హుడు

- ఆయన పాలనలో ప్రజలు నరకం చూశారు
- అందుకే 2024లో తిరుగుబాటుతో ఓడించారు
- లిక్కర్‌లో రూ.32 వేల కోట్లు దోచిన అవినీతిపరుడు
- సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి ఆక్సిజన్
- పొగాకు, మామిడి, కోకో రైతులకు అండగా ఉన్నాం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అద్దంకి/సంతమాగులూరు (చైతన్యరథం): పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే జగన్‌రెడ్డి రాజకీయాలకు అనర్హుడని, ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాలలో పనిచేసిన ముఖ్యమంత్రులలో నెంబర్ వన్ అసమర్ధ సీఎం జగన్ అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు ధ్వజమెత్తారు. బుధవారం అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏఎంసీలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన తేలప్రోలు రమేష్, కమిటీ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో హెచ్‌డీ నల్లబర్లీ పొగాకు రైతులు నష్ట పోకూడదని దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేపట్టిందన్నారు. అందుకు అనుగుణంగానే ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొగాకు, మామిడి, కోకో రైతులకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వం అండగా ఉందని పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిసర ప్రాంతాలకు వస్తే తనకెప్పుడు గొట్టిపాటి హనుమంతరావు, దామచర్ల ఆంజనేయులు గుర్తొస్తారని గత జ్ఞాపకాలను మంత్రి గుర్తుచేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో 42 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అధికారంలో ఉంటే ప్రజలకు సేవ చేశాం..ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాల పోరాటం చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాం. కానీ 2019 నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పడిన కష్టాలు మాటల్లో చెప్పలేనివి..ఒక దుర్మార్గమైన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం అందుకు కారణం. లిక్కర్‌లో రూ.32 వేల కోట్లు దోచిన అవినీతిపరుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు.

వైసీపీ పార్టీ గాలికి పుట్టిన పార్టీ..టీడీపీ ప్రజల హృదయాల్లో, కార్మికుల కండరాల్లో పుట్టిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీని అణగదొక్కాలని నీ తాత రాజారెడ్డి, నీ తండ్రి రాజశేఖర్‌రెడ్డి ప్రయత్నించి విఫలం అయ్యారు..గత ఐదేళ్లలో టీడీపీ శ్రేణులను ఎన్ని ఇబ్బందులు పెట్టినా తలొగ్గలేదు.. మమ్మల్ని ఏం చేయలేక జగన్‌రెడ్డి తోక ముడిచాడు.. రాష్ట్రంలో ప్రజలకు సమస్య వచ్చినా, నేరుగా ఆ సమస్య అప్పటి నాయకులకు చెప్పలేని పరిస్థితి ఉంది. మాట్లాడితే కేసులు పెట్టారని, ఎదిరిస్తే జైలులో వేశారని ఆరోపించారు. జగన్ లాంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకత్వం వహించి పరిపాలన చేస్తే ఈ రాష్ట్రానికే కాదు ఐదు కోట్ల మంది ఆంధ్రులకు అన్యాయం జరిగిందన్నారు. 2024లో జరిగిన ఎన్నికలు ఒక చారిత్రాత్మకమైనవని వ్యాఖ్యానించారు.

# అభివృద్ధికి దుష్టశక్తిలా అడ్డుపడుతున్న జగన్

- రప్పా రప్పా నరికితే తప్పేంటని మాట్లాడతావా?
- పాత సినిమాలో రాజనాల క్యారెక్టర్ గుర్తుకువస్తుంది
- మరి వివేకం సినిమా ఎందుకు కోర్టుకువెళ్లి అడ్డుకున్నావు
- బీసీ, ఎస్సీలను చిత్రహింసలకు గురిచేసి హత్యలు చేశావ్
- ఐదేళ్లూ పోలీస్ వ్యవస్థను అడ్డంపెట్టుకుని వేధించావు
- నీ ఆటలు ఇక సాగవు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు
- పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ధ్వజం



మంగళగిరి (చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రెస్‌మీట్ చూస్తుంటే పాత సినిమాలో రాజనాల క్యారెక్టర్ గుర్తుకువస్తుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో హత్యలు, దౌర్జ న్యాలు చేసి నేడు ఏం తెలియనట్టు సూక్తులు వల్లిస్తున్నాడని ధ్వజమెత్తారు. అవసానదశలో ఉన్న పార్టీని బతికించుకోవాలనే ఆలోచనతో జగన్ మీడియా ముందుకు వస్తున్నారు. ప్రజలు నీకు ఆ రోజే చెప్పుతో కొట్టినట్టు తీర్పు ఇచ్చారు. ఒక్క ఛాన్స్ ఇస్తే ప్రజలకు నరకం చూపించావ్. మళ్లీ నువ్వు వచ్చే పరిస్థితులు లేవని హితవుపలికారు.

## పోలీస్ వ్యవస్థపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

పోలీసులపై మాట్లాడేందుకు సిగ్గు ఉండాలి. డీఐజీని పట్టుకు ని మాఫియా డాన్ అంటావ్. గతంలో చీటికి మాటికి వచ్చే పోలీస్ సంఘాలు నేడు ఎందుకు మౌనంగా ఉంటున్నాయి. మాజీ ఐపీఎస్ సిద్దార్థ కౌశల్ స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే దాన్ని రాజకీయం చేస్తున్నావ్. నీ పాలనలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశావు. సొంత పార్టీ ఎంపీని ఏ విధంగా కొట్టి హింసించావో అందరం చూశాం. నీ కక్ష సాధింపు చర్యల కోసమే ఐదేళ్ల పాటు పోలీస్ వ్యవస్థను వాడుకున్నావు. చెట్లు తొగలించడం, పరదాలు కట్టేందుకు, ప్రతిపక్షాలను వేధింపులకు గురిచేసేందుకు పోలీస్ వ్యవస్థను వాడుకున్నావు. 25వ ర్యాంకు ఉన్న వ్యక్తికి కేవలం నీ సామాజికవర్గం అయినందుకు డీజీపీని చేసి అడ్డంగా దోపిడీలు చేశావు. నిన్ను నమ్ముకుంటే పోలీసు లకు ఏం లభించింది. రామాంజనేయులు జైలుకు పోయాడు. ఐపీఎస్‌లను జైలుకు పంపించావ్. 40 రోజులు సినిమా యాక్టర్ ను హింసించి నానా ఇబ్బందులకు గురిచేస్తే నువ్వు ఏం చేశావు. వాళ్లని అందలం ఎక్కించే ప్రయత్నం చేశావు. యువగళం పాదయాత్ర చేస్తూంటే ఆంక్షలు పెట్టి కనీసం స్టూల్‌పై కూడా నిల్చొని ప్రసంగం ఇచ్చేందుకు అనుమతి ఇవ్వలేదు. అడ్డగోలు గా కేసులు పెట్టిన పనికిమాలిన ప్రభుత్వం నీది. నువ్వు పోలీసు వ్యవస్థను నేడు విమర్శలు చేస్తున్నావు. పోలీస్ వ్యవస్థను వాడు కోవడంలో నిన్ను మించిన వాడు ఎవడూ లేడని ధ్వజమెత్తారు. దళితులను గ్రామ బహిష్కరణ చేస్తే పరామర్శకు వెళు తున్న చంద్రబాబు ఇంటి వద్ద గేట్లకు తాళ్లు కట్టి అడ్డుకుంది ఎవడు? రప్పా రప్పా నకరమని చెబుతున్నావ్ అసలు సిగ్గు ఉందా? సినిమాలో డైలాగులు వాడితే తప్పేంటని మాట్లాడుతున్నావు. సినిమాను సినిమాలా చూడాలి కానీ ఇలా నరికితే మంచిదేగా అంటావా?

## బీసీ, ఎస్సీల గురించి మాట్లాడే హక్కుందా?

జగన్ ఐదేళ్ల పాలనలో బీసీలను బానిసలుగా, ఎస్సీలను అంటరాని వారిగా చూశాడు. బీసీ, ఎస్సీలపై దాడులు, హత్యలు చేయించావు. ఐదేళ్ల పాలనలో బీసీలు, ఎస్సీలకు నరకం చూపిం చారు. నీ ఇంట్లోకి రావాలంటే బీసీ, ఎస్సీలు చెప్పులు బయట వదిలి రావాల్సిన పరిస్థితి, నువ్వు బీసీలు, ఎస్సీల గురించి మాట్లాడటం సిగ్గుచేటు. చిటికేస్తే చీకట్లో నరేకేయండని పేర్ని నాని మాట్లాడితే దాన్ని నువ్వు సమర్థిస్తున్నావు. సమాజంలో అశాంతిని సృష్టించడం, కోర్టులను తప్పుదోవపట్టించడం, పోలీ సులను వేధింపులకు గురించేయడమే నీ పని. నువ్వు కేసుల గురించి మాకు చెబుతున్నావు. దొంగ కేసులు పెట్టించడం నీకు తెలిసినంతగా ఎవరికి తెలియదు. సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేసి థర్డ్ డిగ్రీ ఇప్పించావు. నాలుగేళ్లు నియోజకవర్గానికి రాకుండా అడ్డుకున్నావు. నా సభలకు జనం బాగా వస్తున్నారని చెబుతున్నావ్. వాళ్లంతా జనం కాదు సైకో బ్యాచ్ అదంతా. సిద్ధం సభలకు వేల మందిని వచ్చి నిన్ను ఇంటికి పంపిం చేందు కు సిద్ధమని చెప్పారు. అయినా ఇంకా మారలేదని హితవుపలికారు.

## వివేకం సినిమాను ఎందుకు అడ్డుకున్నావ్?

రప్పా రప్పా నరికితే మంచిదేగా సినిమా డైలాగే కదా అంటున్నావ్. వివేకం సినిమాను ఎందుకు ఆపించావు. వివేకం సినిమా కూడా సినిమాలాగే చూడాలి కాదా. సొంత బాబాయ్‌ని నువ్వు గొడలితో ఎలా నరికావో మొత్తం క్లియర్‌గా ఉంది. అది ప్రజలకు చూపిస్తే ఏమవుతుంది. ఎందుకు కోర్టుకు వెళ్లి మరీ వివేకం సినిమాను అడ్డుకున్నావ్. రిలీజ్ చేయొచ్చు కదా ప్రజ లు చూస్తారుగా అని వ్యాఖ్యానించారు.

## పరామర్శల పేరుతో డ్రామాలు

బంగారుపాళ్యంలో మామిడి రైతుల పరామర్శకు వెళ్లి నానా ఇబ్బందులకు గురిచేశావు.. కర్ణాటక ముఖ్యమంత్రి మన సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మా రాష్ట్రం మామిడి కొనండని వేడు కున్నాడు. నువ్వు కర్ణాటక ప్రభుత్వం ఎక్కువ ధరకు మామిడి కొంటుందని మాట్లాడతావ్. చిత్తూరులో మొత్తం పెద్దిరెడ్డి పల్ప్ ఫ్యాక్టరీలే ఉన్నాయి. సిండికేట్‌లా ఏర్పడి ప్రభుత్వాన్ని ఇబ్బందుల కు గురి చేయాలని చూశారు. రూ.12కి మొత్తం మామిడి కొను గోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. మా ప్రభుత్వం కఠినంగా ఉంటే నువ్వు పర్యటనలు ఎలా చేస్తున్నావ్? ప్రజాస్వామ్యం బద్దంగా చంద్రబాబు ఉన్నారు కాబట్టే నీ ఆటలు సాగుతున్నాయని హితవుపలికారు. నీ పాలనలో పవన్‌కళ్యాణ్ ను అడ్డుకున్నావ్. చంద్రబాబును అడ్డుకున్నావ్. అరెస్టులు చేసి కేసులు పెట్టించావ్. కొల్లు రవీంద్ర, దేవినేని, జేసీ, చింతమనేని ఇలా చెప్పుకుంటూ పోతే వేల మందిపై అక్రమ కేసులు పెట్టించి నిర్బందించావు. 75 ఏళ్ల సీనియర్ పాత్రికేయుడు అంకబాబుని కూడా అరెస్ట్ చేయించావు. సిగ్గు లేకుండా మా ప్రభుత్వం వస్తే జాగ్రత్త అంటూ నేడు హెచ్చరిస్తున్నావు. నీ పాలనను మళ్లీ మళ్లీ కావాలని ప్రజలు కోరుకోవడం లేదని హితవుపలికారు. అధికా రం ఉన్నప్పుడు పబ్జీ ఆడావు.. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నావు మళ్లీ అదే పనిచేసుకో. ఈ గొడవలు సృష్టంచడం, శాంతి భద్రత లకు విఘాతం కలిగించడం ఎందుకు? అని ప్రశ్నించారు. మిర్చి రైతుల పర్యామర్శ పేరుతో అల్లర్లు సృష్టించావు. తెనాలిలో రౌడీ షీటర్లను స్వాతంత్ర్య సమరయోధులైనట్టు పరామర్శించా వు. రాప్తాడులో హెలికాప్టర్ డ్రామా ఆడావు. పొదిలికి వెళ్లి పోగాకు రైతుల పరామర్శ డ్రామా ఆడావు సత్తెనపల్లి నియోజక వర్గంలో ఏడాది క్రితం బెట్టింగ్ వల్ల చనిపోయిన వాడికి విగ్రహం పెట్టి రెంటపాళ్ల పర్యటన పేరుతో ముగ్గురి ప్రాణాలు తీశా వ్. ప్రజలు అన్ని చూస్తున్నారు. నేడు ప్రజాస్వామ్యబద్ధంగా మేం పాలన సాగిస్తున్నాం. పోలీసులు ఇచ్చే సూచనలు పాటించడం లేదు..కావాలని గొడవలు సృష్టిస్తున్నారు.. హక్కుల గురించి మాట్లాడే హక్కు మీకు ఉందా జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిని దుష్టశక్తిలా అడ్డుకుంటున్నారని ధ్వజెమత్తారు. నీ ఐదేళ్ల పాలనలో అమర్ రాజా, లూలూ, కియా అనుసంభ సంస్థ లు, విశాఖలో కాగ్ని జాంట్, జాకీ పరిశ్రమను తరిమేశావు. హామీల గురించి మాట్లాడే హక్కు మీకు ఉందా అని ప్రశ్నించా రు. మొత్తం బకాయిలు పెట్టిపోయావ్. మేము వచ్చి విద్యార్థు లకు తల్లికి వందనం ఎంత మంది ఉంటే అంతమంది విద్యార్థు లకు ఇస్తున్నాం. నీ హయాంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు రాకపోతే మంత్రి నారా లోకేష్ ఇప్పించారు. ఉద్యోగస్థులను నానా హింసలకు గురిచేశావు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ కాజేశావ్. మేం వచ్చాక ఆ సొమ్మును వారికి ఖతాలో మళ్లీ జమ చేశాం. గవర్నర్ పేరుతో అప్పులు చేవావు. నువ్వు నేడు అప్పుల గురించి మాట్లాడుతావు. నువ్వు పెట్టే ప్రెస్‌మీట్ ఒక పెద్ద డ్రామా అని అందరికీ అర్థమైంది. ప్రజలు నీ బూటకపు మాటలు నమ్మేందుకు సిద్ధంగా లేరు. ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు కూడా నీకు చేతకావడం లేదు. నీ పార్టీని బతికించుకోవడం కోసం ప్రజలకు ఇబ్బందులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నావు. భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు.. మళ్లీ వస్తానని అంటుంటే జనం నవ్వుకుంటు న్నారని ఎద్దేవా చేశారు.

## పొగాకును రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడం

# దేశంలో ఇదే తొలిసారి

**కోకో, మామిడి, పొగాకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం - కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు గొట్టిపాటి, అచ్చెన్న**

అద్దంకి (చైతన్యరథం): పొగాకు రైతులకు బాసటగా నిలిచేందుకు బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్‌యార్డులో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలిసి బుధవారం ప్రారంభించారు. రైతులు తీసుకొచ్చిన నల్లబర్లీ పొగాకును మంత్రులు పరిశీలించారు. అనంతరం సంతమాగులూరు నూతన మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... కమిటీ సభ్యులు పదవులను అలంకరణగా భావించకుండా.. బాధ్యతగా తీసుకొని ప్రజల కోసం పని చేయాలని కోరారు.

రాష్ట్రంలో ఈ ఏడాది పొగాకు, కోకో, మామిడి అధిక దిగుబడి వచ్చాయి. దీంతో రైతులకు మార్కెట్‌లో సరైన ధర దక్కలేదు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పొగాకు కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 270 కోట్లు కేటాయించింది. దేశ చరిత్రలో పొగాకు కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టడం ఇదే తొలిసారి. మామిడికి కిలోకు రూ. 4 ఇచ్చి రైతులను కూటమి ప్రభుత్వం



ఆదుకుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో రూ. 3వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కేవలం పెన్షన్ల కోసమే రూ.33,000 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. దీపం పథకంతో ఉచిత గ్యాస్ అందించడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనంలో భాగంగా రూ.15,000 తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేశామని తెలిపారు.

ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అచ్చెన్నాయుడుతో కలిపి వైసీపీ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. 18 మంది టీడీపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రజల పక్షాన 154 మందితో ఐదేళ్లూ పోరాడామన్నారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ఐదేళ్లు పట్టించుకోలేదని తెలిపారు. దీంతో పోలవరం వ్యయం నేడు రెట్టింపు అయిందని విమర్శించారు. జగన్ హయాంలో వెయ్యి మెగావాట్ల పోలవరం విద్యుత్ కేంద్రాన్ని నిర్లక్ష్యం చేసి నాశనం చేశారని విమర్శించారు.

జగన్ రెడ్డి మాటలు నమ్మి వైసీపీ కార్యకర్తలు బెట్టింగ్గుల్లో నష్టపోయి ప్రాణాలు తీసుకున్నారన్నారు. వారి పరామర్శ కోసం జగన్‌రెడ్డి రోడ్డు మీదకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. సొంత కారు కింద పల్నాడు ప్రాంత కార్యకర్త పడినా... పక్కన పడేసి వెళ్లిపోవడం, ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డి బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తోందన్నారు. ఎవరు సీఎంగా ఉంటే అందరికీ మంచి జరుగుతుందో ప్రజలకు తెలుసని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అద్దంకి నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్లకు పైగా వెచ్చించి కాలువలకు మరమత్తులు చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి పరిధిలో రైతులు ఎక్కువగా ఎన్ఎస్పీ కెనాల్ పైనే ఆధారపడి ఉన్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో పూడికను కూడా తీయలేదన్న గొట్టిపాటి... కూటమి ఏడాది పాలనలోనే అద్దంకి నియోజకవర్గంలో మైనర్లతో పాటు మేజర్ కాలవలకూ మరమత్తులు చేసి వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు.

## కోర్టు మసాల్చీల దినసరి వేతనం పెంపు

**నెలలో 26 రోజులకు వర్తింపు - న్యాయ, మైనార్టీ మంత్రి ఫరూక్**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని వివిధ కోర్టులలో దినసరి వేతనంతో పనిచేస్తున్న మసాల్చీల దినసరి వేతనాన్ని రూ.300 నుంచి రూ.570కి పెంచినట్లు న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం, చిన్న చిన్న సహాయక పనులు చేసే వారు (మసాల్చీలుగా పిలువ బడుతున్నారు) దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించినట్లు తెలిపారు. పెంచిన వేతనాన్ని నెలలో 26 రోజుల వరకు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. మసాల్చీలు ఇకనుంచి నెలకు దాదాపు రూ.14,820 వరకు వేతనం పొందుతారని వెల్లడించారు. దీంతో మసాల్చీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, న్యాయశాఖ మంత్రి ఫరూక్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ఏడాదిలోనే హామీలన్నీ అమలు

**- సెంట్రల్ నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు బుధవారం విజయవాడ నగరంలోని 58వ డివిజన్‌లో సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు దేవతోటి నాగరాజు ఆధ్వర్యంలో 44వ బూత్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరిగి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల వివరాలను మై టీడీపీ యాప్‌లో అప్‌లోడ్ చేశారు. వారి సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే హామీలన్నీ అమలు చేస్తూ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తున్న వైనాన్ని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటివరకు అందిన లబ్ధిని, రానున్న రోజుల్లో అందనున్న ప్రయోజనాలను తెలియజెప్పారు. గత వైసీపీ ప్రభుత్వానికి భిన్నంగా నేడు కూటమి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ పిరియా సోమేశ్వరరావు, 58వ డివిజన్ అధ్యక్షుడు కూర్మపు దుర్గారావు, 58వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ సర్వేపల్లి అమర్ నాథ్ గౌడ్, 44వ బూత్ ఇన్చార్గ్ మొహమ్మద్ యాకుబ్, పాలపర్తి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలు, వసతి గృహాల్లో..

# మిగిలిన ఖాళీలు భర్తీ చేయాలి

**- 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలి**
**- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
**- అమలాపురం కలెక్టరేట్‌లో మంత్రి స్వామి సమీక్ష**

అమలాపురం (చైతన్యరథం): డా. బీఆర్ అంబేద్కర్ గురుకులాలు, వసతి గృహాల్లో మిగిలిన ఖాళీలు భర్తీ చేయాలని, 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాలో సంక్షేమ వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, టీచర్ల బోధనా తీరు, విద్యార్థుల ప్రగతి, తదితర అంశాలపై వసతి గృహ సంక్షేమ అధికారులతో మంత్రి సమీక్షించారు. తొలుత వసతి గృహాలలో ఖాళీల సంఖ్య, అద్దె భవనాలు, వార్డెన్ల ఖాళీలు గురించి సమీక్షించారు. మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధి, అంకితభావంతో విద్యార్థుల సంఖ్య పెంచడానికి, అర్హులైన ప్రతి విద్యార్థికి వసతి కల్పించేలా సంక్షేమ అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. పొటెన్షియల్ ఉన్నప్పటికీ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రవేశాలు పెంచేలా చొరవ తీసుకోవాలన్నారు. ఎక్కువగా ఖాళీలు పెట్టి వసతి గృహాలు నిర్వహించడం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందడుగు వేయాలన్నారు. హాస్టళ్లలో భవనాల భద్రత, పారిశుధ్యం, పరిశుభ్రత, ఆహార నాణ్యత, అవసరమైన సౌకర్యాల లభ్యత, పడకలు, అధ్యయన బల్లలు, కుర్చీలు, సురక్షిత తాగునీరు, విద్యుత్, వైద్య సహాయం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అంకిత భావంతో పనిచేయాలన్నారు. 10, ఇంటర్, డిగ్రీ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, అదేవిధంగా అత్యధిక మార్కులు స్కోర్ చేసిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన పది ఎక్సలెన్సీ సెంటర్లలో జాయిన్ చేసి ఐఐటి వంటి ఉన్నత చదువులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ ఏడాది కొత్తగా చేరిన విద్యార్థుల్లో భయం పోగొట్టి పాఠశాలలో ఆహ్లాద వాతావరణం నెలకొల్పేలా చర్యలు చేపట్టాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి ట్యూటర్స్ ద్వారా ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించి పురోగతి చూపించాలన్నారు. ట్యూటర్లు మరింత మంది అవసరమైతే జిల్లా కలెక్టర్ సహకారంతో నియమించుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మనూన్యత, ఒంటరితనం వంటివి పోగొట్టాలన్నారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది స్నేహపూరకంగా వ్యవహరించాలన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఉచిత వసతితో పాటు మూడు పూటలా నాణ్యతతో కూడిన మంచి రుచికరమైన, పోషకాలతో కూడిన భోజనం, దుప్పట్లు, ప్లేట్లు, ట్రంకు పెట్టెలు, ఉచిత పుస్తకాలతో పాటు తల్లికి వందనం పథకం కూడా వర్తింపజేయాలన్నారు. వసతి గృహాల్లో గత విద్యా సంవత్సరంలో సాధించిన



ప్రగతిని ఆయన సమీక్షించి ఇంకా మెరుగైన పురోగతిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు సంక్షేమ వసతి గృహాలను అర్హులైన పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖాళీలు సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వసతి గృహాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల వారు చేరే విధంగా మల్టీ లెవెల్ వసతి గృహాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు వసతి గృహంలో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురచితే సమీపంలోని వైద్యులతో చికిత్స అందించాలన్నారు. 8,340 విద్యార్థులకు ఐసిఐసిఐ ప్రోడెన్షియల్ ఇన్సూరెన్స్‌ను జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టడం వసతి గృహ సంస్కరణలకు తార్కాణమన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థుల సమస్యలను సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్, నోటు పాఠ్యపుస్తకాలు, దుప్పట్లు టవల్స్ సరఫరాతో పాటు కిటికీలకు గుమ్మాలకు దోమల మెష్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి అజయ్ కింద విలేజ్ డెవలప్మెంట్ ప్రణాళికలు రూపొందించి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. వసతి గృహాల్లో ఎలుకలు, దోమలు బెడద లేకుండా నివారణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ దురాగతాల చట్టం అమలుకు సంబంధించి పరిహారాలు చెల్లింపు పెండింగ్ అంశాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న రూ. 60 లక్షలను త్వరలో చెల్లిస్తామని మంత్రి తెలిపారు. వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖపై సమీక్షిస్తూ కృత్రిమ అవయవాల అవసంంపై ఆరా తీశారు. జివిఎస్‌డబ్ల్యూఎస్ సిబ్బంది సమయపాలనపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ మాధుర్, స్థానిక శాసనసభ్యులు ఏ ఆనందరావు, డిఆర్ఓ రాజకుమారి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి జ్యోతిలక్ష్మి దేవి, తదితరులు పాల్గొన్నారు.

# దీపం 2 పథకంలో రెండవ విడత 91.10 లక్షల మందికి గ్యాస్ సిలిండర్ల పంపిణీ

- మాజీ సీఎం జగన్ అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు
- రైతుల కోసం మీరు చేసింది ఏంటో చర్చకు సిద్ధమా
- మంత్రి నాదెండ్ల మనోహర్ సవాల్



విజయవాడ (చైతన్యరథం): మాజీ సీఎం వైఎస్ జగన్ అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని, "రైతుల కోసం మీరు చేసింది ఏంటో చర్చకు సిద్ధమా?" అని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. కానూరు సివిల్ సప్లై భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... మాజీ సీఎం జగన్ అబద్ధాల ప్రచారం చేస్తున్నారన్నారు... ఆయన మాట్లాడిన మాటలకు ఇది ఇది వివరణ గాని ఎదురు దాడి కాదన్నారు... ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని హితవు పలికారు. ప్రజలు అధికారం ఇచ్చేది ఐదేళ్లకు అని జగన్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఐదేళ్లు కాలంలో గుంతలు కూడా పూడ్చలేని జగన్ ఈరోజు కూటమి పాలన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మద్యపాన నిషేధం, అమ్మబడి అని మీరిచ్చిన హామీ ఎప్పుడు ప్రారంభించారు.. ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రో డెవలప్మెంట్, ప్రో వెల్ఫేర్ చేయాలని ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. అభివృద్ధి చేస్తారని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు.. మీకంటే ఎక్కువ బటన్ లు నొక్కుతారని కాదు అన్నారు. దీపం2 పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్లను నాలుగు నెలలకోసారి అందిస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ జగన్‌కు, అతని కార్యకర్తలకు రాలేదని అందరికీ రాలేదని అనుకుంటే ఎలా అని ప్రశ్నించారు. 31 అక్టోబర్ 2024 సంవత్సరంలో దీపావళి రోజున శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా దీపం-2 పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి చొప్పున సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ను అందిస్తున్నామన్నారు. మొదటి విడతలో 97 లక్షల మందికి ఉచిత గ్యాస్ అందించాం అన్నారు. ఇందుకు గాను కూటమి ప్రభుత్వం 846 కోట్లు విడుదల చేసిందన్నారు. రెండవ విడత 91.10 లక్షల మందికి ఉచిత గ్యాస్ అందించాం. ఇందుకు గాను కూటమి ప్రభుత్వం. 712 కోట్లు ఖర్చు ఖర్చు చేసినట్లు తెలిపారు.

# మెరుగైన సమాజం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత



కాజులూరు (చైతన్యరథం): రాష్ట్రంలో మెరుగైన సమాజం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేద ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పదంలో పయనిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ లు పేర్కొన్నారు. అపార అనుభవశాలి, గొప్ప విజనరీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ అభివృద్ధి సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యత నిస్తున్నామని అన్నారు. బుధవారం కాకినాడ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని కాజులూరు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. నవ్యాంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు, ఒకపక్క ప్రభుత్వ నియామకాలు, మరోపక్క ప్రైవేట్ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి నూతన పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే సుమారు పది లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి తద్వారా ఉద్యోగ ఉపాధి కల్పనకు కృషి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు వింటూ వారి అభిప్రాయాలను మై టిడిపి యాప్‌లో పొందుపరిచారు.

# కూటమితోనే రాష్ట్ర సంక్షేమం



రాప్తాడులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న టీడీపీ నేత వై.వి.బీ రాజేంద్రప్రసాద్



బీకే పార్థసారథితో కలిసి ప్రచారం చేపట్టిన మంత్రి అనగాని సత్యప్రసాద్



కొవ్వూరులో ఇంటింటి ప్రచారం చేపడుతున టీడీపీ శ్రేణులు



వినుకొండలో స్థానికులతో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



మార్కాపురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందుల



యలమంచిలిలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ తదితరులు



సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని



సత్తెనపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



ఒంగోలులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



కొత్తపేట నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు



మండపేటలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ



కాకినాడలో కూటమి పాలనపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కురుపాం నియోజకవర్గంలో ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే తోయక



ఎస్ కోటలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే కోళ్ళ లలిత



హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తల ప్రచారం



జగ్గయ్యపేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

# ఏ ఒక్క అర్హుడుకి అన్యాయం జరగదు

●రాజమహేంద్రవరం 13,14 డివిజన్లలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలోని ఏ ఒక్క అర్హుడికి ప్రభుత్వ పథకాలు... సంక్షేమం విషయంలో అన్యాయం జరగదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 13, 14 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... క్లస్టర్ ఇంచార్జ్ లు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, మొకమాటి సత్యనారాయణ నాయకులు రాచపల్లి ప్రసాద్, బుడ్డిగ రవి తదితరులతో కలిసి 13 డివిజన్ ఇంచార్జ్ కప్పల వెలుగు కుమారి, డివిజన్ నాయకులు బొర్రా చిన్ని, నగరబోయిన రామకృష్ణ, రాయి అప్పన్న బాబు, 14వ డివిజన్ ఇంచార్జ్ ఈతలపాటి రవి, డివిజన్ నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, ఈతలపాటి కృష్ణ, బంగారు నాగేశ్వరరావు, ప్రతాప్ తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజ అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో ప్రజలు సురక్షితంగా ఉన్నారని అన్నారు.

# ప్రతి హామీ నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రతి మాటా నిలబెట్టుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలో 17వ డివిజన్ చాకలికుంట ప్రాంతంలో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ డివిజన్ లో గతంలో కనీసం సౌకర్యాలు కూడా ఉండేవి కాదు. విద్యుత్, మంచినీటి అవసరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ఏడాది కాలంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా, విద్యుత్, రోడ్ల వంటి సమస్యలకు పరిష్కారం చూపించారు. దీంతో ఎమ్మెల్యే నసీర్ తమ ప్రాంతానికి రావడంతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. చిరునవ్వులతో ఆశీర్వదిస్తూ సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం వెంట నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను సావధానంగా ఆలకిస్తూ ముందుకు కదిలారు. తమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎలాంటి ప్రణాళికలు చేయాలో చెప్పండంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా? లేవా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? టెక్నికల్‌గా అర్హులకు ప్రభుత్వ పథకాలు నిలిపివేశారా? అంటూ ప్రతి అంశంపై పూర్తి వివరాలు తీసుకున్నారు. కొందరు ప్రభుత్వ పథకాలు తమకు రావాల్సి ఉందని చెప్పడంతో వారి వివరాలు నమోదు చేసుకున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరారి...! ఊసరవెల్లితో కలిస్తే ఉనికే లేకుండా పోతావ్

●బీసీలపై దాడులు.. హత్యలు చేయించిన వారికి నిసిగ్గుగా మద్దతిస్తామా..?

●సీజనల్ పొలిటిక్స్ చేస్తే చరిత్రహీనుడవు కాకతప్పదు : వీరంకి హెచ్చరిక



విజయవాడ (చైతన్యరథం): అవకాశవాద రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటూ.. రాజకీయంగా పతనమైన ఉనికి కాపాడుకునేందుకు ఊసరవెల్లి నాయకులతో కలిసి సీజనల్ పొలిటిక్స్ చేయాలని చూస్తే చరిత్రహీనుడవు కాకతప్పదని, బీసీ వర్గాలపై దాడులు, హత్యలకు పాల్పడిన వారికి మద్దతిస్తే రాజకీయంగా భూస్థాపితం కావటం తథ్యమని మాజీ మంత్రి కరారి ఈశ్వరకుమార్ని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు నటిస్తూ మాజీ మంత్రి ఈశ్వరకుమార్ మంగళవారం మాజీ మంత్రి కొడాలి నానిని కలిసి మద్దతు ఇవ్వడం అతని కుటిల రాజకీయాలకు నిదర్శనమని గురుమూర్తి ఆరోపించారు. ఈ మేరకు బుధవారం గురుమూర్తి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల బీసీలపై వైకాపా నాయకుల ప్రోద్బలంతో దాడులు జరిగినా, హత్యలకు పాల్పడినా నోరు మెదపని కరారి ఈశ్వరకుమార్ ఓ రాజకీయ వ్యభిచారి అని, బీసీలను చంపించిన, బీసీలకు అన్యాయం చేసిన పార్టీకి కొమ్ముకాయడం ఈశ్వర్కుమార్ కుటిల రాజకీయానికి పరాకాష్ట అని నిప్పులు చెరిగారు.

# పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

●ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా విద్యార్థులకు విద్యా బోధన

●గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, మెరుగైన సౌకర్యాలు

●విద్యార్థుల పట్ల సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ

● అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి స్వామి పర్యటన



అమలాపురం (చైతన్యరథం): పేదల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం కోనసీమ జిల్లా అమలాపురం జిల్లాలో మంత్రి పర్యటించారు. అల్లవరం మండలం గోడి గ్రామంలోని అంబేద్కర్ బాలికల గురుకులంలో రూ. 20 లక్షలతో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం, బాస్కెట్ బాల్ కోర్టు, రూ.15 లక్షలతో ప్లే గ్రౌండ్ నిర్మాణానికి మరియుబాలుర గురుకులంలో రూ.24 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, రూ.15 లక్షలతో ప్లే గ్రౌండ్ నిర్మాణానికి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావుతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం విద్యార్థినిలు, విద్యార్థులతో విడివిడిగా ముఖాముఖి నిర్వహించి పాఠశాలలో అందుకున్న సౌకర్యాలు,సమస్యలు, టీచర్ల బోధనా తీరు విద్యార్థులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... పేదల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నాం. విద్యార్థుల పట్ల మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. గురుకులాలు ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 10కి పెంచాం, ఐఐటీ నీట్ లో త్రుటిలో అర్హత కోల్పోయిన విద్యార్థులకు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మోటిక్ కిట్స్ అందజేస్తాం. ఏదైనా అనారోగ్యంతో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు సాంత్వన పథకం ద్వారా రూ.3లక్షల ఆర్థికసాయం అందిస్తున్నాం. విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వంట మనుషులకు శిక్షణ ఇవ్వాలని చంద్రబాబునాయుడు ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ప్రతి వస్తువును మంత్రి లోకేష్ ప్రత్యేకంగా పరిశీలన చేస్తున్నారని మంత్రి స్వామి అన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే జగన్‌కు హత్య రాజకీయాలు అలవాటు

●జగన్ అంటే ఒక విధ్వంసం, వినాశనమంటూ మండిపడ్డ ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ జగన్ తన పాలనలో ఏనాడు ప్రజల అభివృద్ధి గురించి సంక్షేమం గురించి పట్టించుకోలేదు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా ముందువెళ్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసిపి ఎమ్మెల్యే వై.ఎస్.జగన్‌రెడ్డి విమర్శలు చేయటం విడ్డూరంగా వుందంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్ర స్థాయిలో వైసిపి ఎమ్మెల్యే జగన్ రెడ్డిపై మండిపడ్డారు. ఎంపీ కేశినేని శివనాథ్ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా వున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న ప్రజాప్రతినిధులకు, నాయకులకు ప్రజలు ఎన్డీయే కూటమి పాలనపై వారి ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వైసిపి ఎమ్మెల్యే జగన్ మోహన్‌రెడ్డి తన ఉనికి కోసం ఐదు రోజులకొకసారి ప్రెస్ మీట్ పెట్టడం అలవాటు మారిందని ఎద్దేవా చేశారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్‌లను ప్రోత్సహిస్తూ, క్రికెట్ బెట్టింగ్ ఆడి చనిపోయిన వ్యక్తులను పరామర్శించటానికి వెళుతున్న జగన్‌ను ప్రజలు ఛీ కొట్టడానికి రెడీ వున్నారన్నారు. జగన్ అంటే ఒక విధ్వంసం, వినాశనం అని ప్రజలకి బాగా అర్థమైందని, అందుకే జగన్ రెడ్డి జీవితంలో అధికారంలోకి రాకూడదనే 11 సీట్లతో తీర్పు ఇచ్చారన్నారు.. ఈ సారి జగన్‌కి ఆ 11 సీట్లు కూడా ఇవ్వకుండా ప్రజలు బుద్ధి చెప్పటానికి రెడీగా వున్నారని తెలిపారు. ఎమ్మెల్యే జగన్ కు హత్య రాజకీయాలు చేయటం బాగా అలవాటని, అందుకే హింసను ప్రేరేపించే విధంగా వైసిపి నాయకులు, కార్యకర్తలను ప్రోత్సహిస్తున్నాడన్నారు. ఇటీవల మామిడి రైతుల పరామర్శ అంటూ మామిడికాయలను ట్రాక్టర్‌తో తొక్కించి రైతులను అవమానపర్చాడన్నారు. జగన్ ఏ పరామర్శకు వెళ్లిన దౌర్జన్యం, విధ్వంసం కార్యక్రమాలే చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్ మీట్‌లకే పరిమితం అయిన ఎమ్మెల్యే జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా వున్నారని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం అమలు చేసిన ఘనత చంద్రబాబుదే

●అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన : చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్



చింతలపూడి (చైతన్యరథం): ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి మండలం సమ్మిటివారిగూడెంలో'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సత్వరం పరిష్కారం చేయాలని అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో ఫోటో అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ.. జగన్ నవరత్నాలు పేరిట రాష్ట్ర ప్రజలను వంచించాడన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తానని చెప్పి కేవలం ఒక్కరికే అందజేసి మోసం చేశాడన్నారు. కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు అందజేశామన్నారు. నాలుగు వేల రూపాయలు ఫించనును ఒకే సారి పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా పెట్టుకున్నారని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కాగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమాన్ని చంద్రబాబు ఏర్పాటు చేసి, దానిపై ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు.

# రాజారెడ్డి పాలనతో రాష్ట్రాన్ని స్వరనాశనం చేసిన జగన్: చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): రాజారెడ్డి పాలనతో రాష్ట్రాన్ని స్వరనాశనం చేసిన జగన్ ఇంకా ఇదే ధోరణి కొనసాగిస్తే 11 నుంచి 1కి పడిపోవడమూ ఖాయమని హెచ్చరించారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వైకాపా నాయకులు ఇంకా “నరకండి, చంపండి” అనే భాషతో రాజకీయాలను కలుషితం చేస్తున్నారని, ఈ విధమైన ప్రవర్తనను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఈసీ కూడా విషయాన్ని తీవ్రంగా తీసుకుని ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని కోరారు. బాపట్ల జిల్లా సంతమాగులూరులో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్‌గా తేలప్రోలు రమేష్ ప్రమాణం చేస్తే, పాలక మండలి సభ్యులు కూడా అదే కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన జీవీ. “రాజారెడ్డి పాలన”ను గుర్తు చేస్తూ, జగన్ పాలనలో రాష్ట్రం స్వరనాశనానికి గురయ్యిందని విమర్శించారు. వ్యవస్థలు దెబ్బతినేలా చేశాడని, ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి ఏకపక్షంగా పనిచేశాడని మండిపడ్డారు. అందుకే ప్రజలు ఈ రకమైన నాయకత్వాన్ని తిరస్కరించారని, 151 సీట్ల నుంచి 11కి పడిపోవడం దానికి నిదర్శనమన్నారు. ఆ గతాన్ని గుర్తు చేసుకుని ఇకనైనా జగన్ తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు అంశంపైనా మాట్లాడిన జీవీ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చెల్లించిన ధరకు ఈ పొగాకు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు మేలు జరిగిందని అన్నారు. ఇకపై రైతులు మరింత లాభదాయకమైన పంటలవైపు దృష్టి సారించాలన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమానికి రూ.47 వేల కోట్లు : యార్లగడ్డ



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి 47,456 కోట్ల నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం బాపులపాడు మండలం బండారు గూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ ఇంటింటి ప్రచారం నిర్వహించి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలతో రూపొందించిన కరపత్రాలను, గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... రాష్ట్రంలో బీసీలకు తగిన గౌరవం ఇచ్చి గుర్తింపు తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీలకు కేటాయించడంతోపాటు, చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రోత్సాహంతో నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది బీసీ నాయకులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎదిగారని గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. రాబోయే నాలుగేళ్లలో నిరుద్యోగ యువతకు అన్ని రంగాల్లో స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# అధికారం కోసం అడ్డగోలుగా హామీలిచ్చిన జగన్.. ముఖ్యమంత్రి కుర్చీ దక్కగానే ప్రజల నోట్లో మట్టికొట్టాడు

•హామీల అమల్లో జగన్ ఐదేళ్ల పాటు.. ఏటిమల్లన్న... బోడి మల్లన్న సామెతనే నిజం చేశాడు : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): ఏం చేసైనా.. ప్రజల్ని ఎంతగా మోసగించైనా, ఏ విధంగా ఏమార్చైనా సరే ముఖ్యమంత్రి కావాలన్న దురాశతో జగన్ 2019లో ప్రజలకు అడ్డగోలుగా హామీలిచ్చాడు. ఏ ఊరికి వెళ్తే.. అక్కడి సమస్య పరిష్కరిస్తానన్నాడు. కొన్నిచోట్ల ప్రజలు అడగకుండానే వారి మెప్పుకోసం నోటికి పనిచెప్పాడు. తీరా అధికారం దక్కగానే హామీలన్నింటినీ కట్టగట్టి తాడేపల్లి ప్యాలెస్‌లో అటకెక్కించాడు. అలాంటి వ్యక్తి నేడు నిస్సిగ్గుగా 80శాతం హామీలు అమలుచేసిన చంద్రబాబును హామీలపై ప్రశ్నిస్తున్నాడు. ఏరుదాటే దాకా... ఏటిమల్లన్న. దాటాక బోడి మల్లన్న అన్నట్లుగా 2019 ఎన్నికల వేళ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించిన జగన్.. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోగానే.. వారికి ముఖం చాటేశాడు. ఎక్కడ తాను చెప్పిన వాటిపై తనను నిలదీస్తారోనన్న భయంతో పరదాలు.. పోలీసు పహారాల మధ్య దాక్కొని పాలన చేశాడు. చంద్రబాబు 143 హామీలిచ్చాడని అబద్ధాలాడుతున్న జగన్.. ముందు తాను ప్రజలకు చెప్పిన హామీలపై మాట్లాడాలి. హామీలు విస్మరించి ప్రజల్ని వంచించడం జగన్ నైజమైతే... చెప్పినవే కాదు.. ఇంకా ఎన్నో చేస్తానని నేరుగా ప్రజల్లోకి వెళ్లి చెప్పడం చంద్రబాబు మేనరిజం. అని టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు.

**ఇచ్చిన హామీలు వందలు.. అమలుచేసిందేమో అరాకొర..**

వారంలో సీపీఎస్ రద్దన్నాడు.. హామీపై ప్రశ్నించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కక్షసాధింపులకు పాల్పడ్డాడు. దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానన్నాడు... చివరకు కల్తీమద్యం అమ్మి ఆడబిడ్డల తాళిబొట్లు తెంచాడు. 45 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు పింఛన్ ఇస్తాననీ... వంచించాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అని... నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టాడు. ఏటా మెగా డీఎస్సీ అమలు చేస్తానని చెప్పి...ఆశావహుల ఆశలపై నీళ్లుచల్లాడు. ప్రతి ఊరిలో మినరల్ వాటర్ ప్లాంట్ పెడతానని.. చంద్రబాబు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్లు మూసేయించాడు. 5ఏళ్లలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తానని మాటిచ్చి.. టీడీపీ కట్టించిన టిడ్కో ఇళ్లకు రంగులేసి పాడుపెట్టాడు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్ని మారుస్తానని చెప్పి.. సర్కార్ దవాఖానాల్లో దూది...సిరంజీలు కూడా లేకుండా చేశాడు. చివరకు కరోనా సమయంలో ఆక్సిజన్ అందించలేని జగన్ అసమర్థత లక్షలాది చావులకు కారణమైంది. ఎన్నిలక్షల అయినా ప్రభుత్వమే భరించి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తుందని ఊదరగొట్టి.. చివరకు ఆరోగ్యశ్రీ బకాయిలు బాకీ పెట్టి.. ఆసుపత్రుల ఎదుట వైద్యసేవలు బంద్ అని బోర్డులు పెట్టించాడు. డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తానని చెప్పి.. ఆఖరికి స్వయం సహాయక సంఘ సభ్యులు దాచుకున్న సొమ్మును దిగమింగాడు. ప్రతి మండలానికో వృద్ధాశ్రమం కట్టిస్తానని చివరకు తన తల్లినే ఇంటినుంచి గెంటేశాడు. ఇలా చెప్పుకుంటూ పోతే జగన్ ఇచ్చిన హామీల జాబితా కొండవీటి చాంతాడునే మించిపోతుంది. వందలాది హామీలిచ్చి... అరకొరా అమలుచేసి, రాష్ట్రప్రజల్ని మోసగించిన గొప్ప మోసగాడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు. అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

• పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు




గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో ఈ నెల 22వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి సంజీవ్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని, చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన ఉదయం 09.00 గం.ల నుండి 5.00 గం.ల వరకు బ్రాడీపేట 3వ లైన్ మాస్టర్ మైండ్స్ క్యాంపస్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ జాబ్ మేళాకు సుమారు 24 కంపెనీలు రాబోతున్నాయని, 10వ తరగతి నుండి పీజీ చదువుకున్న యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళాకు నెక్స్ జెన్, అపెక్స్, టాటా, ఆదిత్య బిర్లా, మెడ్‌ప్లస్, జాయ్ అలూకాస్, వరుణ్ గ్రూప్, మాస్టర్ మైండ్స్, క్లైవాంట్, ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ తదితర కంపెనీలు రాబోతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

# ప్రజల సమస్యలు పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలి

•ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తే సహించేది లేదు : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల



గుడివాడ (చైతన్యరథం): ప్రజల సమస్యలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ప్రజలను ఇబ్బందులు పాలు చేసేలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. మండల కేంద్రమైన నందివాడ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజల సమస్యలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులకు సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ప్రస్తుత వ్యవసాయ సీజన్ దృష్టిలో ఉంచుకొని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సక్రమంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భారీవర్షాలు వచ్చినప్పుడు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా, మరియు అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

# వైసీపీ ఉగ్రవాదుల పార్టీగా మారింది

• రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలనే వైసిపి కుట్ర

• ఏపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): ఒక మహిళా శాసనసభ సభ్యురాలపై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉన్నత న్యాయస్థానాలు సైతం తప్పుపట్టాయి కానీ జగన్ రెడ్డి మాత్రం ఇంతవరకు స్పందించకుండా ప్రసన్నకుమార్‌రెడ్డిని వెనకేసుకు రావడం దేనికి సంకేతం అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ప్రశ్నించారు. బుధవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఏపిఐడిసి చైర్మన్ ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ... రప్పా రప్పా నరికేయమని పిలుపునిచ్చిన నేతలను, చీకట్లో కన్ను కొట్టే లోపు లేపేయాలి, నరికితే తప్పేంటి అని చెప్పిన నేతలను, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన నేతలను జగన్‌రెడ్డి సమర్థించడం సిగ్గుచేటన్నారు. వైసీపీ పార్టీ ఉగ్రవాదుల పార్టీగా మారిందని, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణానికి ఆటంకం కలిగిస్తూ, అలజడి సృష్టిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలనే కుట్రలో భాగంగానే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిదని ఆరోపించారు. జగన్‌రెడ్డి మద్దతుతోనే వైసీపీ నేతలు మహిళల పట్ల పేట్రేగిపోతున్నారన్నారు. వెంటనే జగన్ రెడ్డి యావత్ మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు.

# మెట్టప్రాంత యువత భవిష్యత్తు కోసం మెగా జాబ్‌మేళా



## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఆనం, ఎమ్మెల్యే కాకర్ల

మర్రిపాడు, (చైతన్యరథం): మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తు కోసం మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం మర్రిపాడు మండలంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి సుమారు 5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపకులు చేశారు. తొలుత మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నారై కొర్రపాటి ప్రియా దంపతుల సహకారంతో ఏర్పాటుచేసిన శంకర్ నేత్రాలయ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని , మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ బస్సులను మంత్రి ఆనం, ఎమ్మెల్యే సురేష్ ప్రారంభించారు. పది రోజులపాటు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మంచి కంటి చూపును పొందాలని సూచించారు.అనంతరం మర్రిపాడు గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం 95 లక్షలతో జల్జీవన్ మిషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 8 సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మర్రిపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ. 2.54 కోట్లతో అదనపు తరగతి గదులు, మౌలిక వసతుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మర్రిపాడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కోల్డ్ స్టోరేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆలోచనల మేరకు యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1, 2 తేదీల్లో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇప్పటికే సుమారు 30 జాతీయ స్థాయి కంపెనీలు జాబ్ మేళాకు హాజరయ్యేందుకు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. మరో 20 కంపెనీలు కూడా పాల్గొంటాయని మంత్రి స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వెబ్సైట్లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి సూచించారు. జాబ్ మేళాలో అభ్యర్థుల అర్హతల మేరకు తక్షణమే సుమారు 1400 వరకు ఉద్యోగాలను ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన యువత అందరూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం జాబ్ మేళా రిజిస్ట్రేషన్లకు సంబంధించి క్యూఆర్ కోడ్ ను మంత్రి ఆవిష్కరించారు. మంత్రి ఎమ్మెల్యే పర్యటనలో ఆర్డీవో పావని, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, సీడాప్ అధికారి హైమావతి, తాసిల్దార్ అనిల్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ సుపరిపాలన చేరాలి

దర్శి, (చైతన్యరథం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పార్టీ క్యాడర్ పిలుపునిచ్చారు. తన నివాసంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కడియాల లలిత్ సాగర్ మాట్లాడారు. ఇంటింటికీ సుపరిపాలన తీసుకువెళ్లాలని కోరారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. ప్రతి ఇంటికీ మన పథకాలు సక్రమంగా వెళుతున్నాయా లేదో చూడాలన్నారు. కార్యకర్తలు నాయకులు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.





## త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ

### ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): గ్రామాలలో కక్షలకు దూరంగా, కులాలకు, మతాలకు అతీతంగా, పార్టీల బేధం లేకుండా గ్రామాల అభివృద్ధికి తాను సిద్ధమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కందమూరు గ్రామంలో దాదాపు 2.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కందమూరు - ఉప్పుటూరు ప్రధాన రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. 90 రోజుల్లో ఈ రోడ్డు పనులను పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. సంవత్సర కాలంలోనే నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనులను సంతృప్తికరంగా చేశామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నెల్లూరు రూరల్‌లో 100కి 100 శాతం గెలిచితీరుతామన్నారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితోపాటు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఒంగోలులో..

ఒంగోలు మండలం లోని ఉలిచి, బొద్దులూరివారిపాలెం, గుండాయిపాలెం, దేవరంపాడు హరిజనవాడు, దేవరంపాడు గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికీ ప్రచారం కార్యక్రమంలోఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు.



### బండి ఆత్మకూరులో...

బండి ఆత్మకూరు మండలం సోమయాజులపల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు. కాలనీవాసుల ఇళ్లవద్దకు వెళ్ళి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.



# మార్కాపురం ఏఎంసీకి కొత్త కార్యవర్గం



మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. చైర్మన్‌గా మాలపాటి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్‌గా దొండపాటి వెంకటేశ్వర్లు, మిగతా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంఎమ్మెల్యేను కమిటీ కార్యవర్గసభ్యులు సన్మానించారు. కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌లో రెండు నూతన బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో డ్రోన్ వ్యవస్థను తీసుకొచ్చింది సీఎం చంద్రబాబే

## టెక్నాలజీ సాయంతో వ్యవసాయాన్ని సులభతరం చేస్తున్నారు, ప్రభుత్వం అందించే వాటిని సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే సునీత, సబ్సిడీపై డ్రోన్ అందజేత



రాప్తాడు, (చైతన్యరథం): వ్యవసాయంలో డ్రోన్ వ్యవస్థను తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం వారికి డ్రోన్ ను అందజేశారు. వ్యవసాయశాఖ ద్వారా ఐదు మంది రైతులకు సబ్సిడీపై డ్రోన్ ను అందించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా పొలాలకు మందులను పిచికారి చేసే విధానాన్ని స్వయంగా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. దీనిపై రైతులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్డును కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారని.. అందులో భాగంగా డ్రోన్‌ను తీసుకొచ్చారన్నారు. కూలీల ఖర్చును, సమయాన్ని, మందుల వేస్టేజిని తగ్గించేందుకు ఈడ్రోన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 10లక్షలు విలువ చేసే ఈ పరికరాన్ని ఐదు మంది రైతులకు కలిపి అందిస్తున్నట్టు చెప్పారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీనే 8లక్షలు ఉంటుందని.. మిగిలిన 2లక్షలు బ్యాంక్ లోన్ ఉంటుందన్నారు. ఇది కేవలం ఐదు మంది రైతులకే కాకుండా మిగిలిన రైతులకు ఉపయోగపడేలా చూడాలన్నారు. పదేళ్ల క్రితం అమెరికాలో టెక్నాలజీ సాయంతో వ్యవసాయాన్ని చూశానని.. ఇప్పుడు ఏపీలో కూడా ఇలాంటి విధానాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు.

# టీడీపీ ఖాతాలో మడకశిర మున్సిపాలిటీ

**- చైర్మన్‌గా నరసింహరాజు, వైస్‌గా ప్రభావతి ఎన్నిక, అభినందించిన ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**



మడకశిర, (చైతన్యరథం): మడకశిర నగరపాలక పంచాయతీ(మున్సిపాలిటీ)ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. గతంలో వైసీపీకి అనుకూలంగా ఉన్న మడకశిర మున్సిపాలిటీ కూటమి పాలనలో ప్రభుత్వానికి అనుకూలంగా మారింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. తద్వారా మడకశిర మున్సిపాలిటీలో టీడీపీ సభ్యుల సంఖ్య పెరగడంతో బుధవారం చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియను ఎన్నికల రిటర్నింగు అధికారి నిర్వహించారు. బలప్రదర్శనలో టీడీపీకి అత్యధిక మెజార్టీ ఉండడంతో మున్సిపల్ చైర్మన్‌గా నరసింహరాజును, వైస్ చైర్మన్‌గా ప్రభావతిని కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మడకశిర మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల అధికారి చేతుల మీదుగా చైర్మన్, వైస్ చైర్మన్లకు ఎమ్మెల్యే నియామక పత్రాలను అందించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దర్జాగా దర్జీలా బట్టలు కుట్టిన ఎమ్మెల్యే

**వెంకటంపల్లి సుపరిపాలనలో పాల్గొన్న పరిటాల సునీత**

రాప్తాడు, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామంలో ఆమె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గ్రామంలో సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాల వలన ఎవరికైనా పథకాలు అందకపోతే వాటిని వెంటనే పరిశీలించి, పథకాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు గ్రామంలో అందరితో కలిసిపోయి వారి కష్ట, సుఖాలు తెలుసుకున్నారు. అనారోగ్యానికి గురయిన మాజీ జడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఒక మహిళ కుట్టు మిషన్ మీద ఉండగా ఎమ్మెల్యే సునీత కుట్టు మిషన్ ద్వారా దుస్తులు కుట్టి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ రెడ్డి లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారన్నారు. అలాంటి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అందిందన్నారు. గత ప్రభుత్వం అమ్మ ఒడి విషయంలో మాట తప్పారన్నారు. ఇక పింఛన్లు, ఇతర పథకాల విషయంలో టీడీపీకి చెందిన వారని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. కానీ తాము కోర్టుకు వెళ్లి వారికి మొత్తం డబ్బు చెల్లించేలా చేశామన్నారు. వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమల్లోకి వస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



# కడప నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి**

కడప, (చైతన్యరథం): నగరంలోని రవీంద్రనగర్ వద్ద ఉన్న షామిరియా బ్రిడ్జ్, లా కాలేజ్ బ్రిడ్జ్‌లు చాలా కాలంగా నిర్మాణానికి నోచుకోక ట్రాఫిక్ సమస్యలతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఈ బ్రిడ్జ్‌ల నిర్మాణం పూర్తి చేస్తామని కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి రెడ్డి హామీ ఇచ్చారు, ఇచ్చిన హామీ ప్రకారం, హైదరాబాద్ నుంచి ఇంజనీరింగ్ నిపుణులను తీసుకొచ్చి స్థల పరిశీలన చేసి, బ్రిడ్జ్‌ల నిర్మాణానికి అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొందరలో ఈ బ్రిడ్జ్‌ల నిర్మాణం ప్రారంభం అవుతాయి. దీంట్లో ఎటువంటి అనుమానాలు లేవు. ప్రతిపక్షాలు ఏవేవో మాట్లాడుతా ఉంటాయి అవన్నీ మేము పట్టించుకోము, కడప నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం, మా పని మేము చేసుకుంటా పోతాం అని శ్రీనివాసరెడ్డి అన్నారు.



## ఇళ్లు, ఇళ్లపట్టాలు ఇవ్వాలి


**అధికారులకు పరిటాల శ్రీరాం సూచన**

ధర్మవరం, (చైతన్యరథం): నియోజకవర్గంలో అర్హులైన పేదలకు, చేనేతలకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇచ్చే బాధ్యత మనదేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డి.ఇ శంకర్ లాల్, ఏ.ఈ చిరంజీవి, మున్సిపల్ ఆర్.ఐ శివకుమార్, టిపిఓ అలివేలమ్మ, విజయ భాస్కర్, టిడ్కోప్రతినిధి తిరుమని, రాజేష్, ఇన్ ఛార్జి తహసీల్దార్ సురేష్, వీఆర్వో రవి మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా మంత్రి సత్యకుమార్ చేపట్టిన పాదయాత్రలో గత 15రోజులుగా తాను నిర్వహిస్తున్న సుపరిపాలన కార్యక్రమాల్లో వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తుల మీద చర్చించారు. ప్రధానంగా చాలా మంది ఇళ్ల పట్టాలు లేవని, ఇళ్ల మంజూరుకి సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా వచ్చాయని.. వీటిన్నింటినీ పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్ల వలన ప్రజలు నేటికీ ఇబ్బందులు పడుతున్నారన్నారు.





రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో 1.60కోట్ల ఎస్ఎస్ఏ నిధులతో అదనపు భవనాల నిర్మాణం కోసం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భూమిపూజ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ నల్లరాళ్లపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కె పార్థసారథి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, నాయకులు కార్యకర్తలు తదితరులు.



డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ ప్రచారంపై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువులు ఆగకూడదు

**అందుకే అందరికీ తల్లికి వందం : ఎమ్మెల్యే పల్లె సిందూర**

కొత్త చెరువు, (చైతన్యరథం): పేద విద్యార్థుల చదువు మధ్యలో ఆగకూడదనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థి తల్లి ఖాతాలో రూ .15 వేలు జమ చేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం బైరాపురం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరాపురం సర్పంచ్ రవి, టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్, మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణ, వలిపీ శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి సుధాకర్ ,సురేష్, బండ్లపల్లి మాజీ సర్పంచ్ కిష్టప్ప, టీడీపీ నాయకులు చలపతి కిష్టప్ప, కొత్తచెరువు మాజీ సర్పంచ్ శివప్రసాద్, లోకనాథ నాయుడు, శంకరప్ప ఒబిరెడ్డి లక్ష్మీనారాయణ శంకరప్ప కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జోకులేయడం నా హక్కు.. నోటీసులివ్వడం వారి హక్కు..

**ప్రహసనంగా మారిన కుణాల్, మహారాష్ట్ర వ్యవహారం**



స్టాండప్ కమెడియన్ కుణాల్ కామ్రా, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్నాథ్ షిండేపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆయనపై పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ విషయంలో కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కుణాల్ పెట్టిన సోషల్ మీడియా పోస్టు వైరల్‌గా మారింది. 37 ఏళ్ల వయసున్న తనకు పెళ్లి కాలేదు కానీ.. కోర్టు కేసులు ఎదుర్కొంటుండడం వల్ల విడాకులు తీసుకున్నంత మానసిక క్షోభ అనుభవిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కేసులను ఎదుర్కోవడం చాలా కష్టంగా మారిందని వాపోయారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కుణాల్ చేసిన వ్యాఖ్యలకు గాను ఇటీవల మహారాష్ట్ర శాసనసభ హక్కుల కమిటీ అతడికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించడంపై స్పందిస్తూ.. "షోకాజ్ నోటీసులు ఇవ్వడం వారి హక్కు. జోకులు వేయడం నా హక్కు అని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన మాటలు మరోసారి వైరల్‌గా మారాయి. ఇటీవల ముంబయిలో కుణాల్ కామ్రా హాస్య వినోద కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఏక్‌నాథ్ షిండే పై ఓ పేరడీ పాటను ఆలపించడం ఈ వివాదానికి కారణమైంది. ఉప ముఖ్యమంత్రిపై అవమానకర వ్యాఖ్యలు చేశారంటూ పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో కుణాల్ కోర్టు కేసులను ఎదుర్కోవాల్సి వచ్చింది. అనంతరం ముందస్తు బెయిల్ కోసం కుణాల్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అతడికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

## వంద జిల్లాల్లో ధన్‌ధాన్య పథకం అమలు

**కేంద్ర క్యాబినెట్ ఆమోదం**

కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం ధన్ ధాన్య కృషి యోజనకు ఆమోదం తెలిపింది. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ.24 వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్‌ను అమలు చేయనున్నారు. 2025–26 నుంచి ఆరేళ్ల కాలానికి 100 జిల్లాలను కవర్ చేసేలా దీన్ని చేపడుతున్నారు. పునరుత్పాదక ఇంధనంలో ఎన్టీపీసీకి రూ.20వేల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రోదసిలో 18 రోజులు గడిపి, అనేక ప్రయోగాలను నిర్వహించి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన వ్యోమగామి శుభాంశు శుక్లాను అభినందిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంటకోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేసేందుకు గోదాముల సదుపాయం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజనను రూపొందించారు. ఈ కార్యక్రమం కోసం ఏటా రూ.24వేల కోట్లు వ్యయం చేస్తారు.

మొత్తం 11 శాఖల్లో 36 పథకాలు, రాష్ట్రంలోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా దీన్ని అమలు చేస్తారు. ఉత్పాదకత తక్కువగా ఉండటం, అన్ని రుతువుల్లోనూ పంట సాగుబడి చేయకపోవడం, రుణ లభ్యత అత్యంత తక్కువగా ఉండటం అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తిస్తారు..ఈ పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా పర్యవేక్షించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తారు. ప్రతి ధన్ ధాన్య జిల్లాలో ఈ పథకం పురోగతిని 117 పెర్మానెంట్ ఇండికేటర్ల ద్వారా పర్యవేక్షిస్తారు. దీని ద్వారా ఏటా 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నట్లు అంచనా.

## రేపటి టెక్నాలజీతో ఇవాళ యుద్ధం చేయాలి

**అందుకనుగుణంగా రక్షణ సామర్థ్యాలు తక్షణం మెరుగుపడాలి**

**చీఫ్ ఆఫ్ డిఫెన్స్‌స్టాఫ్ అనిల్ చౌహాన్ స్పష్టీకరణ**



భారత్ తన రక్షణ సామర్థ్యాలను తక్షణం మెరుగుపరుచుకోవాల్సి ఉందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. రేపటి టెక్నాలజీని వినియోగించి ఇవాళ యుద్ధరంగంలో పోరాడాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. అలాంటి సమయంలో నిన్నటి ఆయుధాలతో నేడు యుద్ధం చేసి జయించలేమని వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక వర్క్ షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. "మన వ్యూహాత్మక మిషన్లకు కీలకమైన సాంకేతికత కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్నారు. దిగుమతి చేసుకున్న టెక్నాలజీపై ఆధారపడటం వల్ల మన సంసిద్ధత దెబ్బతింటుందన్నారు. స్వదేశీ సాంకేతికతను వేగంగా అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను చౌహాన్ మరోసారి గుర్తుచేశారు. ఇక ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ ప్రయోగించిన డ్రోన్లు, ఆయుధాలను సమర్థవంతంగా నిర్వీర్యం చేశామని, వాటివల్ల భారత సైన్యం, పౌరులకు చెందిన మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం కలగలేదని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆత్మనిర్భర్ భారత్ గురించి చౌహాన్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించింది. స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది. మేము మా సొంత శాటిలైట్ వనరులతో సమర్థవంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు నిర్వహించాం. ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది. అని అన్నారు. స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, పెద్ద పరిశ్రమలు ఇప్పుడు రక్షణ వ్యవస్థలో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. "యుద్ధమంటూ వచ్చినప్పుడు నష్టం జరుగుతుంది. అయితే, నష్ట తీవ్రత కంటే.. ప్రత్యర్థులపై మన స్పందన ఎలా ఉందనేది ముఖ్యం. కేవలం మూడు రోజుల్లోనే సమర్థవంతంగా, పౌరులకు ఎలాంటి నష్టం కలిగించకుండా మేం స్పందించాం" అని చెప్పారు. భారత్ దీర్ఘకాల యుద్ధాలను ఎప్పుడూ కోరుకోదని.. దానివల్ల దేశ అభివృద్ధి మందగిస్తుందన్నారు. అలాగే రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వారానికి వంద గంటలు పని చేసే ప్రధాని మోదీ


**ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వెల్లడి**



పని గంటలపై కొంతకాలంగా దేశంలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో వారంలో 100 గంటలు పనిచేసే వ్యక్తి ప్రధాని మోదీ మాత్రమేనని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి అభిప్రాయపడ్డారు. ఎంపీ తేజస్వీ సూర్య ఈ విషయాన్ని తెలిపారు. నారాయణమూర్తితో కలిసి విమానంలో ప్రయాణించగా... తమ మధ్య పని గంటలపై చర్చ జరిగినట్లు వెల్లడించారు. ముంబయి నుంచి బెంగళూరుకు తిరిగి వెళ్తుండగా నారాయణమూర్తితో కలిసి విమానంలో ప్రయాణించినట్లు తేజస్వీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తమ మధ్య ఎంతో స్ఫూర్తిదాయకమైన సంభాషణ జరిగిందన్నారు. భారత ఐటీ సేవల రంగానికి నారాయణమూర్తి మార్గదర్శకత్వం వహించి.. దానిని ప్రపంచ శక్తి కేంద్రంగా మార్చారన్నారు. ఇన్ఫోసిస్ లక్షలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకు నేందుకు కారణమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఏఐ, నైతిక విలు వలు తదితర అంశాల గురించి కూడా తమ మధ్య చర్చకు వచ్చాయ ని తెలిపారు. కాగా... 'మీరు చెప్పిన వారానికి 70 గంటలు పని చేయడానికి ప్రయత్నిస్తున్నా" అని నారాయణమూర్తితో సరదాగా చెప్పానని తేజస్వీ పేర్కొన్నారు. అందుకు "నాకు తెలిసి వారానికి 100 గంటలు పనిచేసే వ్యక్తి ఒక్క ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే' అని ఆయన బదులిచ్చారని తెలిపారు. ప్రపంచ దేశాలతో పోటీపడా లంటే భారత్లోని యువత వారానికి 70గంటల పాటు పని వేయాలని నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. కొందరు దీన్ని సమర్థించగా.. మరికొందరు వ్యతిరేకించారు. వారానికి 30 గంటల పాటు పని వేయాలంటూ ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలూ నెట్టింట చర్చకు దారితీశాయి.

## నిమిషకు శిక్ష పడాల్సిందే.. బాధిత కుటుంబం

**క్షమాధనాన్ని తీసుకునేలా ఒప్పించడానికి మతగురువుల ప్రయత్నం**



కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఆమె మరణ శిక్షను యెమెన్ ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేయడంతో కాస్త ఊరట లభించింది. అయితే మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం మాత్రం ఆమెకు శిక్ష పడాల్సిందేనని పట్టుబడుతోంది. నేరానికి క్షమాపణ ఉండదని మృతుడు సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహది స్పష్టం చేశారు. ఆమెకు శిక్ష పడాల్సిందేనని, బ్లడ్మనీకి అంగీకరించబోమని వెల్లడించారు. శిక్ష అమలు వాయిదా అనంతరం అతడు ఫేస్ బుక్‌లో పోస్టు పెట్టారు. మధ్యవర్తిత్వం, సయోధ్య కోసం ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాలు కొత్తవేమీ కావన్నారు. తమకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదన్నారు. తమెదుర్కొన్న ఒత్తిళ్లు తమ అభిప్రాయాన్ని మార్చవన్నారు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. డబ్బుతో మనిషి ప్రాణానికి వెలకట్టలేం. మాకు న్యాయం దక్కాల్సిందే" అని అర్థం వచ్చేలా పోస్టులో రాసుకొచ్చారు. అలాగే దోషిని బాధితురాలిగా చిత్రీకరించే ప్రయత్నం వేయొద్దని వ్యాఖ్యానించారు. కాగా.. నిమిష మరణశిక్ష వాయిదా పడిన విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. యెమెన్ జైలు అధికారులతోపాటు ప్రాసిక్యూషన్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. "నిమిష బాధిత కుటుంబాలు పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేందుకు మరింత సమయం ఇవ్వాలని గత కొన్ని రోజులుగా యెమెన్ ప్రభుత్వాన్ని భారత్ కోరుతోంది. ఈ విషయంలో స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్తో నిరంతరం జరిపిన సంప్రదింపులు ఫలించాయి" అని పేర్కొంది. ఇదిలాఉంటే.. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కోట్ల) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. సమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. ఈ క్షమాధనాన్ని తీసుకునేలా బాధిత పటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరుపుతున్నారు. ఆ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

## గెలిస్తే నేనే సీఎం: పళని

**తమిళనాట విపక్ష కూటమి పరస్పర అవగాహన**



వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం అన్ని పార్టీలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ సమయంలో తన మిత్రపక్షం భాజపాకు అన్నాడీఎంకే ఒక షరతు విధించింది. తాము ఎన్నికల్లో గెలిస్తే.. తమ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని వెల్లడించింది. మా కూటమి గెలుస్తుంది. కానీ అన్నాడీఎంకేనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మా పార్టీనే కూటమికి నాయకత్వం వహిస్తోంది. ఇది నా నిర్ణయం. అని భాజపా స్పష్టం చేసింది. ఇంకా అంతకుమించి ఏం కావాలి' అని అన్నాడీఎంకే నాయకుడు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి వ్యాఖ్యలు చేశారు.

2019లో జరిగిన సార్వత్రిక, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే, భాజపా కలిసి పోటీ చేశాయి. అయితే తమ అధినేత్రి జయలలితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కె అన్నామలై భాజపా రాష్ట్ర సారథిగా ఉంటే తాము 'ఎన్డీయే'లో ఉండబోమని 2023లో ప్రకటించిన అన్నా డీఎంకే 2024 లోక్‌సభ ఎన్నికల ముందు కూటమి నుంచి బయటకొచ్చి విడిగా పోటీకెళ్లింది. కానీ ఆ చీలిక డీఎంకేకు బాగా లాభించింది. తమిళనాట ఒంటరిగా ఎదుగుదామని ఆశించిన భాజపాకు ఆ ఎన్నికల్లో భంగపాటు ఎదురైంది. ఈ నేపథ్యంలో అన్నామలైను రాష్ట్ర సారథి బాధ్యతల నుంచి తొలగించింది. సుదీర్ఘ చర్చల తర్వాత అన్నాడీఎంకేతో తిరిగి పొత్తు కుదుర్చుకుంది. ఈ పొత్తు విషయంలో భాజపా అగ్రనేత అమిత్ కీలకంగా వ్యవహరించారు. డీఎంకే, కాంగ్రెస్ కూటమిని ఓడించి అధికారంలోకి రావాలని ఈ భాగస్వామ్య పక్షాలు ఎత్తులు వేస్తున్నాయి. ఈ తరుణంలో పళనిస్వామి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# విమాన కాక్‌పిట్‌ల్లో వీడియో రికార్డర్లు

## - అంతర్జాతీయంగా మరోసారి చర్చనీయాంశం

విమానాల కాక్‌పిట్‌ల్లో బ్లాక్‌బాక్స్‌లతో పాటు వీడియో రికార్డర్ల ఏర్పాటు అంతర్జాతీయంగా మరోసారి తెరపైకి వచ్చింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదానికి సంబంధించి ఇంజిన్లకు ఇందన సరఫరా నిలిచిపోవడం వల్లే దుర్ఘటన జరిగిందని ప్రాథమిక దర్యాప్తు నివేదిక వెల్లడించింది. విమానం చివరి క్షణాల్లో పైలట్ల మధ్య సంభాషణ బ్లాక్ బాక్స్‌లో నిక్షిప్తమైనప్పటికీ.. కాక్‌పిట్ లోపల ఏం జరిగిందన్నదే ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో కాక్‌పిట్‌లో వీడియో రికార్డర్ల ఏర్పాటు అంశం మరోసారి తెరపైకి వచ్చింది.



కార్లు, ట్రక్కులు తదితర వాహనాల్లో కూడా వీడియో కెమెరాలు ఏర్పాటు చేస్తున్న ఈ కాలంలో విమాన కాక్‌పిట్‌ల్లో ఇవి లేకపోవడమనేది ఆశ్చర్యకర విషయమే. పైలట్ల మధ్య సంభాషణలను రికార్డు చేసేందుకు బ్లాక్ బాక్స్ వ్యవస్థ ఉన్నప్పటికీ.. వీడియో రికార్డర్ ఏర్పాటును మాత్రం తప్పనిసరి చేయలేదు. కొన్ని విమానయాన సంస్థలు మాత్రమే వీటిని అమలుచేస్తున్నాయి. దశాబ్దాలుగా వీటి ఏర్పాటుపై భిన్న వాదనలు ఉన్నప్పటికీ.. అమెరికా ఫెడరేషన్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వంటివి మాత్రం తప్పనిసరి చేయడం లేదు.

కాకాక్‌పిట్‌ల్లో వీడియో రికార్డింగ్‌లను పైలట్ సంఘాల వ్యతిరేకిస్తున్నాయి. వ్యక్తిగత గోప్యతతోపాటు వీడియోలను దుర్వినియోగం చేస్తారనే వాదన ఉంది. రికార్డింగ్‌ల గోప్యతపై 'ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్' సహా ఇతర పైలట్ సంఘాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. క్రమశిక్షణా చర్యల కోసం విమానయాన సంస్థలు ఈ ఫుటేజీని వాడటం, లేదా ప్రమాదాలు జరిగిన తర్వాత ఫుటేజీని బహిర్గతం చేయడం వంటివి పైలట్ల మానసిక స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయనే ఆందోళనలు ఉన్నాయి.

ఇలాఉంటే అహ్మదాబాద్ విమాన ప్రమాదం ప్రాథమిక నివేదికపై ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) చీఫ్ విల్లీ వాల్ష్ తొలిసారి స్పందించారు. విమాన కాక్‌పిట్లలో వీడియో రికార్డర్లను ఏర్పాటు చేయాలనే బలమైన వాదన ఉందన్న ఆయన.. పైలట్లపై పర్యవేక్షణ కోసం కెమెరాలు దర్యాప్తులో ఎంతో దోహదం చేస్తాయన్నారు. వీటిని ఎందుకు నిరాకరిస్తున్నారనే విషయాన్ని ఓ మాజీ పైలట్‌గా తాను అర్థం చేసుకోగలనని.. ఇదే సమయంలో విమాన ప్రమాదాలపై సంపూర్ణ, సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఉందని వాల్ష్ ఉద్ఘాటించారు..

వాణిజ్య విమానాల కాక్‌పిట్‌ల్లో కెమెరాల ఏర్పాటు అవసరం ఉందని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్‌కు అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ( ఎన్‌టీఎస్‌బీ) చైర్మన్ జిమ్ హాల్ ఇంతకుముందే సిఫార్సు చేశారు. గతంలో ఈజిప్టు ఎయిర్ సంస్థకు చెందిన బోయింగ్ 767 విమానాన్ని పైలట్ ఉద్దేశపూర్వకంగా కూల్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

### హెలికాప్టర్ ప్రమాదంలోనూ..

ఆస్ట్రేలియాలో ఇటీవల సముద్రంలో హెలికాప్టర్ కూలిపోయిన ఘటనలో పైలట్ చనిపోగా.. ఆ దర్యాప్తులో వీడియో రికార్డింగ్ కీలకంగా నిలిచింది. హెలికాప్టర్ ఆటోమోడ్‌లో ఉన్నప్పుడు పైటల్... మొబైల్ చూడటం, ఆహారం, శీతలపానీయాలు తీసుకునేందుకు ఎక్కువ సేపు కేటాయించినట్లు నివేదికలో తేలింది. హెలికాప్టర్లో ఉన్న కెమెరాల వల్ల ఈ విషయం తేలడంతో ఇతర తయారీ సంస్థలు కూడా వీటి వాడకాన్ని పరిగణించాలని ఆస్ట్రేలియన్ ట్రాన్స్‌పోర్ట్ సేఫ్టీ బ్యూరో (ఏటీఎస్‌బీ) సూచించింది. ఇకపైనా కాక్‌పిట్‌ల్లో వీడియో రికార్డర్ల ఏర్పాటుపై అంతర్జాతీయ వియానయాన సంస్థలు నిర్ణయం తీసుకుంటాయేమో చూడాలి.

# అమెరికా దారిలోనే నాటో

### - రష్యాతో వ్యాపారం చేస్తే 100 శాతం శుంకాలు విధిస్తామని హెచ్చరిక

సుంకాలతో బెదిరించే విషయంలో నాటో కూడా అమెరికా దారిలోనే నడుస్తోంది. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు రష్యాను ఆర్థికంగా దెబ్బతీసేలా అమెరికా ప్రయత్నిస్తుంది. అందులో భాగంగా ఆ దేశంతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై సుంకాలు విధిస్తామని బెదిరింపులకు పాల్పడింది. ఈ క్రమంలో రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే 100 శాతం సుంకం విధిస్తామని భారత్‌తో సహా చైనా, బ్రెజిల్ దేశాలను నాటో హెచ్చరించింది.



అమెరికా సెనెటర్లతో సమావేశమయిన అనంతరం నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె మాట్లాడుతూ.. చైనా అధ్యక్షుడు, భారత ప్రధాని, బ్రెజిల్ అధ్యక్షుడు ఎవరైనా సరే రష్యాతో వ్యాపారం చేస్తూ.. వారి నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఆయా దేశాలపై 100 శాతం సుంకం విధిస్తాం. మాస్కోలోని ఆ వ్యక్తి (వ్లాదిమిర్ పుతిన్‌ను ఉద్దేశిస్తూ) శాంతి చర్చలకు రాకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. మా చర్యలు ఈ దేశాలను తీవ్రంగా దెబ్బతీస్తాయి. కాబట్టి వ్లాదిమిర్ పుతిన్‌కు వెంటనే ఫోన్ చేసి శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోవాలని ఒత్తిడి తీసుకురండి. లేకుంటే మూడు దేశాలకు భారీ ఎదురుదెబ్బలు తగులుతాయని హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఉక్రెయిన్‌కు గగనతల రక్షణ వ్యవస్థలను మాత్రమే కాకుండా క్షిపణులు కూడా భారీగా సరఫరా చేయనున్నారని వెల్లడించారు.

ఇక, రష్యాపై ట్రంప్ తీసుకుంటున్న చర్యలను యూఎస్ రిపబ్లికన్ సెనెటర్ థామ్ టిల్లిస్ ప్రశంసించారు. కానీ, 50 రోజుల వరకు సమయం ఇవ్వడం తనను ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ఈ సమయంలో పుతిన్ యుద్ధంలో గెలవడానికి ప్రయత్నిస్తారన్నారు. హత్యలు చేసి, మరింత భూభాగాన్ని కాజేసి ఆ తర్వాత శాంతి చర్చలకు వచ్చేందుకు ముందుకొస్తారన్నారు.

ఇదిలాఉండగా.. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు వ్యవహారంలో రష్యా వైఖరిపై ట్రంప్ సీరియస్‌గా ఉన్నారు. యుద్ధం ముగింపునకు 50 రోజుల్లోపు ఒప్పందం కుదుర్చుకోకపోతే పెద్దఎత్తున టారిఫ్‌లు విధిస్తామని రష్టాను హెచ్చరించారు. అయితే, ఈ బెదిరింపులను రష్యా కొట్టిపారేసింది. అదనపు ఆంక్షలను ఎదుర్కొనేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్లు ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి సెర్గెయ్ లావ్రోవ్ పేర్కొన్నారు.

# అమెరికాలో భారీ వరదలు

అమెరికాలోని ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలతో వరదలు ముంచెత్తడంతో న్యూయార్క్, న్యూజెర్సీ, పెన్సిల్వేనియాలలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల కారణంగా న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని సూచించారు. న్యూయార్క్ నగరంలో పలు సబ్‌వే సేవలు రద్దుకాగా... రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మన్‌హట్టన్ సబ్‌వే స్టేషన్ లోకి వరదనీరు ప్రవహిస్తున్న వీడియో సామాజిక మాధ్యమంలో చక్కర్లు కొట్టింది. స్టాటన్ ఐలాండ్లో 10.2-15.2 సె.మీ వర్షపాతం నమోదు కాగా... పెన్సిల్వేనియాలోని మౌంట్‌జాయ్ ప్రాంతంలో కేవలం ఐదు గంటల్లోనే 17.8 సె.మీ వర్షం కురిసింది. దీంతో ఈ ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బుధవారం నాటికి వర్ష బీభత్సం తగ్గినా...వరద నీటితో రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి.

# ఇజ్రాయెల్ క్యాన్సర్ కణితిలాంటిది

### - ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ



అమెరికా, ఇజ్రాయెల్ దేశాలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇజ్రాయెల్ నేరాల్లో అమెరికా భాగస్వామి అని మండిపడ్డారు. ఇజ్రాయెల్ ఓ క్యాన్సర్ కణితి వంటిదన్నారు. అమెరికా చెప్పుచేతల్లో నడుచుకుంటోందని ధ్వజమెత్తారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం జరిగి, అటు అమెరికాతో అణు చర్చలు జరపనున్న వేళ సుప్రీం లీడర్ ఖమేనీ స్పందిస్తూ అమెరికా, ఇజ్రాయెలతో గొప్పగా పోరాటం చేశామన్నారు. మళ్లీ ఎలాంటి దాడులు జరిగినా దీటుగా ప్రతిస్పందించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందన్నారు.

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఇటీవల 12 రోజుల పాటు జరిగిన యుద్ధంలో జోక్యం చేసుకున్న అమెరికా.. ఇరాన్‌లో అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఇరాన్‌కు చెందిన అనేక మంది అణు శాస్త్రవేత్తలు, వందలాది మంది పౌరులను ఇజ్రాయెల్ సైన్యం అంతమొందించింది. మొత్తంగా దాదాపు 1060 మంది చనిపోయినట్లు అంచనా. వీటికి ప్రతిస్పందనగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిపింది. ఆ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా దాడులు చేయడం, అనంతరం ఇజ్రాయెల్-ఇరాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించిన విషయం తెలిసిందే.

# విద్యాశాఖలో సిబ్బంది తొలగింపు సబబే

### - అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు

ఫెడరల్ ప్రభుత్వ రూపురేఖలను మార్చేయడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు ఆ దేశ సుప్రీంకోర్టు పూర్తి మద్దతు ఇస్తోంది. ఫెడరల్ ప్రభుత్వ సిబ్బందిని గణనీయంగా తగ్గించాలన్న విధానాన్ని గతవారం సమర్థించిన సుప్రీంకోర్టు.. ఫెడరల్ విద్యా శాఖలో 1,400 మంది సిబ్బంది లే ఆఫ్‌నకు తాజాగా అనుమతించింది. దీంతో విద్యా శాఖ రద్దవడం ఖాయమైంది. లే ఆఫ్ లు విద్యా శాఖను దెబ్బతీస్తాయంటూ వాటిని నిలిపేసిన బోస్టన్ జిల్లా జడ్జి మైయోంగ్ జౌన్ తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయగా, సర్వోన్నత న్యాయస్థానం ట్రంప్ నిర్ణయాన్నే సమర్థించింది. సుప్రీంకోర్టు తీర్పు దేశమంతటా విద్యార్థులు, తల్లిదండ్రులకు గొప్ప విజయమనీ, ఫెడరల్ విద్యా శాఖ విధుల్లో పెద్ద మొత్తం రాష్ట్రాలకు బదలీ అవుతాయని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో తెలిపారు. అయితే ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాన్ని తాము ఎందుకు సమర్థించినదీ సుప్రీంకోర్టు వివరించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. దీనిపై తమ న్యాయపోరాటం కొనసాగుతుందని మసాచుసెట్స్ రాష్ట్రంలోని నగరాలు, విద్యాసంస్థల తరపు న్యాయవాది ఒకరు చెప్పారు.

# అదనపు ఆంక్షలను సమర్ధంగా ఎదుర్కొంటాం

### - ట్రంప్ హెచ్చరికలపై రష్యా ధీమా




ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు 50 రోజుల్లోపు ఒప్పందం కుదుర్చుకోకపోతే పెద్దఎత్తున టారిఫ్‌లు విధిస్తానంటూ రష్యాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలను రష్యా కొట్టిపారేసింది. అదనపు ఆంక్షలను ఎదుర్కొనేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. రష్యాపై ఇప్పటికే పెద్దఎత్తున ఆంక్షలు అమలులో ఉన్నాయి. వాటిని మేం సమర్థంగా ఎదుర్కొంటున్నాం. కొత్తవాటినీ దీటుగా ఎదుర్కొంటామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గెయ్ లావ్రోవ్ ధీమా వ్యక్తం చేశారు. చైనాలో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సభ్యదేశాల విదేశాంగశాఖ మంత్రులు సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధం పరిష్కారానికి 50 రోజుల సమయం ఇవ్వడం వెనుక ట్రంప్ అంతర్యాన్ని తెలుసుకోవాలని ఉందన్నారు. గతంలోనూ 24 గంటలు, 100 రోజులు ఇలా గడువులు ఇచ్చారని గుర్తుచేశారు.

ఉక్రెయిన్ యుద్ధం ముగింపు వ్యవహారంలో రష్యా వైఖరిపై ట్రంప్ ఇప్పటికే పలుమార్లు మండిపడ్డారు. రెండురోజుల క్రితం నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టెతో భేటీ సందర్భంగా.. పుతిన్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన తీరు తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్నారు. పుతిన్ పగలు అందంగా మాట్లాడతారు. రాత్రయితే ప్రజలపై బాంబులతో విరుచుకుపడతారు. ఆ ప్రవర్తన నచ్చట్లేదని ట్రంప్ దుయ్యబట్టారు.

# నాలుగో టెస్ట్ తుది జట్టులో బుమ్రా, పంత్?

ఇంగ్లాండ్‌లోని మాంచెస్టర్‌లో ఈ నెల 23 నుంచి మొదలు కానున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్ ఆడటంపై టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి సానుకూల సంకేతాలు వస్తున్నాయి. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి పాలైన టీమిండియా ప్రస్తుతం నాలుగో టెస్ట్ మ్యాచ్ గెలవడంపై దృష్టి సారించింది. మూడు, నాలుగు టెస్ట్ మ్యాచ్‌లకు మధ్యలో దాదాపు పది రోజుల విరామం వచ్చింది. నాలుగు టెస్ట్‌లో గెలిస్తేనే టీమిండియా రేస్‌లో నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2–1తో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో నాలుగో మ్యాచ్‌లో గెలిస్తేనే టీమిండియా పోటీలో నిలుస్తుంది. నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కీలక ఆటగాళ్లు రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా ఆడతారా అనేది అనుమానంగా మారింది. వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో ఆడబోయేది లేదని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై టీమిండియా మాజీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా కచ్చితంగా ఆడాలని, లేకపోతే ఆ మ్యాచ్‌లో పరిస్థితి టీమిండియాకు అనుకూలంగా ఉండదని చెబుతున్నారు. ఇక, మూడో టెస్ట్ మ్యాచ్‌లో గాయపడిన రిషబ్ పంత్ కీపింగ్ కూడా చేయలేకపోయాడు. ఈ నేపథ్యంలో నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు పంత్ అందుబాటులో ఉంటాడా అనేది అనుమానంగా మారింది. అయితే పంత్ వేలికి పెద్ద గాయం కాలేదని, కాస్త విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని సమాచారం.





అయితే తాజా సమాచారం ప్రకారం బుమ్రా, పంత్ ఇద్దరూ నాలుగో టెస్ట్ ఆడతారని తెలుస్తోంది. రేస్‌లో నిలవాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన ఈ మ్యాచ్ విషయంలో తుది జట్టుపై మేనేజ్‌మెంట్ అనవసరమైన ప్రయోగాలు చేసే అవకాశం లేదు. ఈ క్రమంలో తాజా కథనాల ప్రకారం.. బుమ్రా తుది జట్టులో ఉంటాడని తెలుస్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా 'త్వరలోనే మీకు తెలుస్తుంది' అని చెప్పాడు కానీ.. బుమ్రాకు విశ్రాంతి ఇస్తామని మాత్రం అనలేదు.

పంత్ విషయంపై మాట్లాడుతూ అతడు స్కానింగ్ కోసం వెళ్లాడు. అతడి గాయం పెద్దదేమీ కాదు. తప్పకుండా నాలుగో టెస్టుకు అందుబాటులో ఉంటాడని కెప్టెన్ గిల్ వ్యాఖ్యానించాడు. సరిగ్గా ఇప్పుడదే నిజమయ్యే అవకాశం ఉంది. బుమ్రాతోపాటు రిషబ్ పంత్ ఆడతాడని కథనాలు వెలువడుతున్నాయి. లార్డ్స్ టెస్ట్‌ఓ వేలి నొప్పితోనే పంత్ ఆడేందుకు ప్రయత్నించాడు. పంత్ ఒకవేళ పూర్తిస్థాయి ఫిట్‌గా ఉండుంటే మూడో టెస్టులో టీమ్ ఇండియా తప్పకుండా గెలిచేదని అభిమానులు అంటున్నారు.

**స్టోక్స్‌తో పోల్చండి: ఇర్ఫాన్**

దీనిపై భారత మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ విషయంలో లేని వర్క్‌లోడ్ అంశం బుమ్రా విషయంలో ఎందుకు తెరపైకి వస్తోందో అర్థం కావటం లేదన్నాడు. బెన్‌స్టోక్స్ 9 ఓవర్ల స్పెల్ వేశాడు. బ్యాటింగ్ చేశాడు. బౌలింగ్ చేశాడు.

ఫీల్డింగ్‌లో రనౌట్ చేశాడు. కెప్టెన్‌గా ఉన్నాడు. అతడు 4– డీ ప్లేయర్. అతడి విషయంలో మాత్రం వర్క్ లోడ్ అంశం తెరపైకి రాదు. కానీ, భారత్‌లో మాత్రం భిన్నం. జస్ప్రీత్ బుమ్రా ఐదు ఓవర్ల స్పెల్ మాత్రమే వేశాడు. అతడి వర్క్‌లోడ్‌పై చర్చ అనవసరం. జోఫ్రా ఆర్చర్ కూడా నాలుగేళ్ల తర్వాత టెస్టుల్లోకి వచ్చాడు. ఆరు ఓవర్ల స్పెల్ వేశాడు. ఇలా ఆర్చర్, స్టోక్స్ స్పెల్ మీద స్పెల్ బౌలింగ్ వేస్తుంటే.. భారత పేసర్లు మాత్రం చాలా వెనకబడిపోయారు. లార్డ్స్ టెస్టులో భారత్ ఓటమికి ప్రధాన కారణం అదనపు పరుగులే. ఇంగ్లాండ్ కంటే డబుల్ ఎక్స్‌ట్రా రన్స్ ఇచ్చామన్నాడు.

## కరణ్‌పై వేటు ఖాయం?



దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనతో ఎనిమిదేళ్ల తరువాత ఇంగ్లాండ్ సిరీస్‌కు జాతీయ జట్టులో చోటు సంపాదించు కున్న కరుణ్‌నాయర్‌పై పేలవ ప్రదర్శన కారణంగా తరువాతి రెండు టెస్టులకు వేటు పడే అవకాశం కనిపిస్తోంది. కీలకమైన లార్డ్స్ టెస్ట్‌లో టీమ్ ఇండియా విజయం ముంగిట బోల్తా పడింది. ఇంగ్లాండ్ చేతిలో 22 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో 2–1తో వెనకబడింది. ఇక సిరీస్‌లో మిగిలి ఉన్న రెండు మ్యాచ్‌లూ టీమ్ ఇండియాకు కీలకం కానున్నాయి. సిరీస్ పోరులో నిలవాలంటే ముఖ్యంగా జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిందే. ఈ నేపథ్యంలో టీముకు భారంగా మారుతున్న కరుణ్ నాయర్‌పై వేటు పడే అవకాశాలున్నాయని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు ఓ అంచనాకు వస్తున్నారు.

వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత.. టీమ్ ఇండియా తరఫున టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన ఏకైక బ్యాటర్ కరుణ్‌నాయర్. డిసెంబర్ 19, 2016న ఇంగ్లాండ్‌పై అతడు ఈ ఫీట్ను సాధించాడు. ఈ ఇన్నింగ్స్ తర్వాత అతడు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అలా ఫామ్ కోల్పోయి టీమ్ క్రమంగా దూరమయ్యాడు. అప్పటి నుంచి సెలెక్టర్లు అతడిని అసలు పరిగణనలోకే తీసుకోలేదు. తిరిగి దేశవాళీల్లో సత్తా చాటి.. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం.. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత టీమిండియాలోకి పునరాగమనం చేశాడు.

కానీ రీఎంట్రీలో.. కరుణ్ నాయర్ తడబడుతున్నాడు. బ్యాటింగ్లో తనదైన ముద్ర వేయలేకపోతున్నాడు. ఇప్పటి వరకు జరిగిన మూడు టెస్టు మ్యాచుల్లోనూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. లీడ్స్ లోని హెడింగ్లీ వేదికగా జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్లో కరుణ్ నాయర్ డకౌట్‌గా వెనుదిరిగాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులకే పరిమితమ య్యాడు. బర్మింగ్‌హామ్లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 31, రెండో ఇన్నింగ్స్‌లో 26రన్స్ మాత్రమే చేశాడు. కీలకమైన లార్డ్స్ టెస్టో మొదటి ఇన్నింగ్స్‌లో 40, రెండో ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. ఇలా మొత్తంగా ఆరు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 131 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మూడు మ్యాచుల్లోనూ కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు చేయలేకపోయాడు.

**సాయి సుదర్శన్‌కు అవకాశం**

మాంచెస్టర్ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ను పక్కన పెట్టి.. ఐపీఎల్ స్టార్.. సాయి సుదర్శన్‌ను ఆడించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా... సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వరించిన అవకాశాలను మాత్రం కరుణ్‌నాయర్ సరిగా అందిపుచ్చుకోలేకపోతున్నాడని టీమ్ ఇండియా అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## ఇంగ్లాండ్ కొంపముంచిన స్లో ఓవర్ రేట్

***- డబ్ల్యూటీసీ పట్టికలో ఒక స్థానం కిందకు***



లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌పై ఇంగ్లాండ్ 22 పరుగుల తేడాతో గెలిచింది. ఐదు టెస్టుల సిరీస్‌లో 2–1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దీంతో ఐసీసీ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో ఏకంగా రెండో స్థానంలోకి దూసుకు వెళ్లింది. అయితే, తాజాగా ఐసీసీ నిర్ణయంతో ఇంగ్లాండ్ ఆనందం ఆవిరైంది. పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. లార్డ్స్ టెస్ట్‌లో స్లో ఓవర్ రేటే ఇందుకు కారణం.

ప్రస్తుతం ఐసీసీ టెస్టు ఛాంపియన్ షిప్ (2025–27) నాలుగో సీజన్ కొనసాగుతోంది. ఇది ముగిసేనాటికి తొలి రెండు స్థానాల్లో నిలిచిన టీమ్‌లు ఫైనల్లో తలపడతాయనేది తెలిసిన విషయమే. అందుకోసం అన్ని జట్లకూ ప్రతి మ్యాచ్ కీలకమే. పర్సంటేజీ ఆధారంగా టాప్–2 జట్లేంటో నిర్ణయిస్తారు. దీంతో మూడు టెస్టులు ఆడిన ఇంగ్లాండ్ రెండింట్లో గెలవడంతో 24 పాయింట్లు, 66.67 శాతం విజయాలతో రెండో స్థానానికి చేరుకుంది. ఇలాంటి సమయంలో ఇంగ్లాండ్‌కు షాక్ తగిలింది. లార్డ్స్ టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఆ జట్టుకు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానాతోపాటు రెండు పాయింట్లు కోత పడింది. ఐసీసీ చర్యలతో ఇంగ్లాండ్ 22 పాయింట్లకు చేరగా.. విజయాల పర్సంటేజీ 61.11 శాతానికి పడిపోయింది. దీంతో రెండో స్థానం నుంచి మూడో స్థానానికి దిగజారింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా (100 శాతం) మూడు విజయాలు సాధించి అగ్రస్థానంలో ఉంది. శ్రీలంక (16 పాయింట్లతో 66.67 శాతం) రెండో స్థానానికి దూసుకొచ్చింది. మూడు టెస్టుల్లో రెండు ఓడిపోయిన భారత్ జట్టు 33.33 శాతంతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. బంగ్లాదేశ్ (16.67) ఐదో స్థానంలో నిలిచింది.

## టెస్ట్ బౌలర్లలో అగ్రస్థానంలో బుమ్రా

***- టాప్‌టెన్‌లో ఐదుగురు ఆసీస్ బౌలర్లు***

ఇంగ్లాండ్ తో జరిగిన మూడో టెస్టులో ఏడు వికెట్లు పడగొట్టిన టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 పాయింట్లతో టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851) బుమ్రాకు మధ్య 50 రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన డే/నైట్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్ వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు. దీంతో టాప్–10లో ఐదుగురు ఆస్ట్రేలియా బౌలర్లు ఉన్నట్లయింది. ఆసీస్‌తో జరిగిన డే/నైట్ టెస్టులో ఎనిమిది వికెట్లు తీసిన విండీస్ ఫాస్ట్ బౌలర్ షమార్ జోసెఫ్ 15 స్థానాలు ఎగబాకి 14వ ర్యాంకులో నిలిచాడు. లార్డ్స్ టెస్టులో నాలుగు వికెట్లు తీసిన భారత స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ 12 స్థానాలు మెరుగై 46వ ర్యాంకుకు చేరుకున్నాడు.

బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) తిరిగి అగ్రస్థానానికి చేరుకున్నాడు. భారత్‌తో జరిగిన మూడో టెస్టులో రూట్ (104,40) రాణించిన సంగతి తెలిసిందే. హ్యారీ బ్రూక్ (862) మూడో స్థానానికి పడిపోగా.. కేన్ విలియమ్సన్ (867) రెండో ప్లేస్‌కు చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ (801)ను వెనక్కినెట్టి స్టీవ్ స్మిత్ (816) నాలుగో స్థానంలో నిలిచాడు. రిషబ్ పంత్ ఒక స్థానం దిగజారి ఎనిమిదో స్థానానికి, శుభ్‌మన్ గిల్ మూడు స్థానాలు దిగజారి తొమ్మిదో ర్యాంక్‌కు పడిపోయారు. రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ ఐదేసి స్థానాలు మెరుగై వరుసగా 34, 35 ర్యాంక్‌ల్లో నిలిచారు.



# హొంబలే ఫిల్మ్స్.. క్వాలిటీ విషయంలో రాజీ ఉండదు

ప్రభాస్ హీరోగా హొంబలే ఫిల్మ్స్ మూడు భారీ ప్రాజెక్టు చేయనున్నట్లు గతేడాది ప్రకటించిన విషయం తెలిసిందే. ఒకే బ్యానర్‌లో మూడు ప్రాజెక్టు చేయడంపై ప్రభాస్ స్పందించారు. ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హొంబలే ఫిల్మ్స్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ బ్యానర్‌లో వర్క్ చేయడం ఎంతో ప్రత్యేకమన్నారు. విజయ్ కిరంగదూర్ వల్లే హొంబలే సంస్థ ఈ స్థాయికి చేరింది. తనతో కలిసి వర్క్ చేసే వారిని ఆయన జాగ్రత్తగా చూసుకుంటారు. అందరితో కలివిడిగా ఉంటారు. 'సలార్' తో మా ప్రయాణం మొదలైంది. మేమంతా ఒక కుటుంబంలా మారాం. ఆయన నాకొక కుటుంబ సభ్యుడితో సమానం. నా మాదిరిగానే బయట వారితో ఎక్కువగా కలవరు. 'కేజీఎఫ్' షూట్లో చోటు చేసుకున్న ఒక సంఘటన నాకు ఇప్పటికీ గుర్తుంది. ఆ సినిమా కోసం ఒక భారీ సెట్ వేయగా అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగింది. బడ్జెట్ విషయంలో టీమ్ అందరూ ఎంతో కంగారుపడ్డారు. కంగారు పడొద్దు. డబ్బు విషయంలో ఏమాత్రం ఆలోచించవద్దు. అనుకున్న విధంగా సినిమా చేయండి అని విజయ్ ధైర్యం చెప్పారు. సినిమా మేకింగ్‌కు వచ్చే సరికి క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడరు. ఆ విషయం నాకెంతో నచ్చింది. అందుకే ఆయనతో వరుస ప్రాజెక్టు చేస్తున్నానని ప్రభాస్ తెలిపారు.



విభిన్నమైన కథలతో ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలనే లక్ష్యంతో విజయ్ కిరంగదూర్ 'హొంబలే ఫిల్మ్స్' నిర్మాణ సంస్థను స్థాపించారు. పునీత్ రాజ్‌కుమార్ హీరోగా నటించిన 'నిన్నిందలే'తో నిర్మాణ రంగంలో ఈ సంస్థ ప్రయాణం మొదలైంది. 2018లో విడుదలైన 'కేజీఎఫ్' ఈ సంస్థకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. దీని తర్వాత 'కాంతార', 'సలార్ సీజ్ ఫైర్' వంటి చిత్రాలు ఈ బ్యానర్‌లో నిర్మితమై ఘన విజయాన్ని అందుకున్నాయి. 2023 లో వచ్చిన 'సలార్'లో ప్రభాస్ హీరోగా నటించారు. దీనికి కొనసాగింపుగా సలార్ -2 రానుంది. ప్రభాస్‌తో చేయనున్న మూడు ప్రాజెక్టుల గురించి గతేడాది చివర్లో ఈ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. "భారతీయ సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసేలా మూడు చిత్రాల భాగస్వామ్యంలో ప్రభాస్‌తో కలిసి వర్క్ చేయడం ఆనందంగా ఉంది. ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమాటిక్ అనుభూతిని సృష్టించాలనే మా నిబద్ధతకు సంబంధించిన ప్రకటన ఇది. వేదిక సిద్ధమైంది. ముందుకుసాగే మార్గం అపరిమితంగా ఉంటుంది. సలార్ -2 తో ఈ ప్రయాణం ప్రారంభమవుతుందని తెలిపింది. 2026, 2027, 2028ల్లో ఈ చిత్రాల నిర్మాణం ఉండనున్నట్లు చెప్పింది. అయితే సలార్ 2 మినహాయించి మిగిలిన ప్రాజెక్టులు ఏమిటనే విషయాన్ని నిర్మాణ సంస్థ తెలియజేయలేదు.

## స్పిరిట్ కోసం ఎదురుచూస్తున్నా..



ప్రభాస్ హీరోగా సందీప్ వంగా తెరకెక్కిస్తున్న స్పిరిట్ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని త్రిప్తి డిమ్రి చెప్పింది. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి త్రిప్తి డిమ్రి. ఆమె నటించిన 'ధడక్ 2' ఆగస్టు 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన రాబోయే చిత్రాల వివరాల గురించి పంచుకున్నారు. సందీప్ వంగా దర్శకత్వంలో తాను నటించిన 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. విభిన్నమైన కథల్లో నటించినప్పుడే నటిగా ఎదుగుదల ఉంటుంది. ఇండస్ట్రీలోని టాలెంటెడ్ డైరెక్టర్ల సినిమాల్లో నటించే అవకాశం రావడం గొప్ప వరం. వేర్వేరు వ్యక్తులతో పనిచేయడం మంచి అనుభవం. వారి నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. అవి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడతాయి. నేను విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాను. ఈ ఏడాది లోనే అది విడుదల కానుంది. దానితో పాటు స్పిరిట్లో నటిస్తున్నా. దీన్ని సందీప్ వంగా గొప్పగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం విడుదల కోసం ఉత్సాహంగా ఉన్నాను. స్పిరిట్ ఓ అందమైన చిత్రం అని త్రిప్తి తెలిపారు.

**జాన్వీ, దీపికా బదులుగా త్రిప్తి!**

జాన్వీ కపూర్ తొలి సినిమా ధడక్. విజయవంతమైన ఈ రొమాంటిక్ సినిమాకు సీక్వెల్‌గా 'ధడక్ 2' రూపొందింది. అయితే ఈ సీక్వెల్లోనూ జాన్వీ నటిస్తారని అనుకున్నారు. అయితే ఆమెకు బదులుగా త్రిప్తిని తీసుకున్నారు. షాజియా ఇక్బాల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధడక్' లో సిద్ధాంత్ చతుర్వేది సరసన త్రిప్తి కనిపించనున్నారు. ఇక ప్రభాస్ హీరోగా రానున్న స్పిరిట్ సినిమా కోసం సందీప్ వంగా మొదట దీపికా పదుకొణెను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. తర్వాత కొన్ని రోజులకు ఈ ప్రాజెక్‌లోకి త్రిప్తిని తీసుకుంటున్నట్లు చిత్రబృందం ప్రకటించడం గమనార్హం.

## తల్లయిన కియారా

నటి కియారా అద్వానీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. వారికి పండంటి ఆడబిడ్డ జన్మించింది.. ముంబయిలోని రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఈ జంట ప్రకటించిన విషయం తెలిసిందే. 2021లో విడుదలైన 'షేర్షా'లో సిద్ధార్థ్, కియారా నటించారు. ఆ సినిమా షూటింగ్‌లోనే వీరిద్దరి మధ్య ప్రేమ పుట్టింది. 'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో భాగంగా తన లవ్ స్టోరీని కియారా పంచుకుంది. ఇటలీలోని రోమ్‌లో సిద్ధార్థ్ తనకు లవ్ ప్రపోజ్ చేసినట్లు చెప్పింది. దీంతో 2023 ఫిబ్రవరి 7న కుటుంబసభ్యుల సమక్షంలో రాజస్థాన్‌లో వీరి పెళ్లి జరిగింది. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం కియారా నటించిన 'వార్ 2' ఈ ఆగస్ట్ 4న విడుదల కానుంది. ఇక సిద్ధార్థ్ మల్హోత్రా, జాన్వీ కపూర్ జంటగా రూపుదిద్దుకుంటున్న 'పరమ్ సుందరి' ఈ నెల 25న విడుదల కానుంది. అరుణాబ్ కుమార్ దర్శకత్వంలో 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'లోనూ సిద్ధార్థ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు.



## నా మిత్రుడిని కలిశా.. ఎంతో సంతోషంగా ఉంది



నటుడు, మక్కళ్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ మరికొన్ని రోజుల్లో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆయన తన మిత్రుడు, సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను కలిశారు. రాజ్యసభలోకి అడుగు పెట్టనుండటంపై తన ఆనందాన్ని స్నేహితుడితో పంచుకున్నారు. ఈ మేరకు రజనీకాంత్ తో కలిసి దిగిన పలు ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

నూతన ప్రయాణాన్ని ప్రారంభించే ముందు నా ఆనందాన్ని నాకెంతో ఇష్టమైన స్నేహితుడితో పంచుకున్నా. ఈ క్షణం నాకెంతో సంతోషంగా ఉందని రాసుకొచ్చారు.

కమల్ 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. విపక్ష ఇండియా కూటమిలో ఇది భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి ఎంఎన్ఎం మద్దతు ప్రకటించింది. ఇందుకుగాను చేసుకున్న ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభస్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. అప్పుడు కుదిరిన ఒప్పందం ప్రకారం 2025లో ఎంఎన్ఎం పార్టీకి ఓ రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ క్రమంలోనే కమల్ తమిళనాడు నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 25న రాజ్యసభ సభ్యుడిగా ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు.



## ఆకట్టుకునేలా రష్మిక 'నదివే' సాంగ్

నేషనల్ క్రష్ రష్మిక, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రల్లో రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్. ఈ సినిమా ప్రమోషన్స్ ను చిత్ర బృందం వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలోనే అందులోని తొలిపాట 'నదివే' వీడియోను బుధవారం విడుదల చేసింది. స్వీయ సంగీత దర్శకత్వంలో హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాటను పాడారు. రాకేందు మౌళి సాహిత్యం అందించారు. ఈ పాటలో రష్మిక, దీక్షిత్ డ్యాన్స్ ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది.

**రవితేజకు పితృ వియోగం**

ప్రముఖ నటుడు రవితేజకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో మంగళవారం రాత్రి రాజగోపాల్ రాజు తుదిశ్వాస విడిచారు. ఆయనకు ముగ్గురు కుమారులు కాగా.. వారిలో రవితేజ పెద్ద కుమారుడు. రెండో కుమారుడు భరత్ 2017లో కారు ప్రమాదంలో కన్ను మూశారు. మరో కుమారుడు రఘునటుడిగా పలు సినిమాల్లో కనిపించారు. తూర్పు గోదావరి జిల్లాలో జన్మించిన రాజగోపాల్ రాజుఫార్మాసిస్ట్‌గా పనిచేశారు. ఉద్యోగ రీత్యా ఉత్తర భారతదేశంలో ఎక్కువగా గడిపారు. చిత్ర పరిశ్రమకు రాకముందు రవితేజ కూడా జైపూర్, ఢిల్లీ, ముంబయి ల్లో ఉన్నారు. రాజగోపాల్ రాజు మృతిపై పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.